National Doctors Day July 1
నవతెలంగాణ
డాక్టర్స్ డే స్పెషల్
పేజీలు : 16 | రంగారెడ్డి - వికారాబాద్ | శనివారం | 1 జూలై 2023 | www.navatelangana.com



ప్రాణదాత వైద్యుడు

- నిరంతర శ్రామికుడు
- సెలవు లేని సేవకుడు
- త్యాగ ధనుడు
- ప్రకృతి సవాళ్లకు ఎదురీదే వీరుడు
- నేడు వైద్య పితామహుడు 'బిసి రాయ్' జయంతి
- జాతీయ డాక్టర్స్ డే

నిరంతర శ్రామికుడు.. సెలవు లేని సేవకుడు.. త్యాగ ధనుడు.. ప్రాణ రక్షకుడు.. ఏ సమయమైనా.. ఏ సందర్భమైనా కాలంతో యుద్ధం చేసే యోధుడు.. ప్రకృతి సవాళ్లకు ఎదురు నిలిచి గెలిచే వీరుడు. కొన ఊపిరితో వచ్చిన రోగికి ఊపిరి పోసి.. కొత్త జీవితాన్ని ఇచ్చే.. విజ్ఞాన సృష్టికర్త.. కొత్త ఆవిష్కరణల రూపకర్త. సేవే వృత్తిగా.. తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజల ప్రాణాలు కాపాడేవాడు.. ఈ లోకంలో కొనలేనిది ప్రాణం ఒక్కటే.. అలాంటి ప్రాణాలను కాపాడే వైద్యుడే కనబడే దేవుడు. ఆ దేవుడే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే వైద్యుడు. అలాంటి డాక్టర్లలందరికీ సెల్యూట్.. నేడు జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-
రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

4లో...







వైద్యం సేవా దృక్పథం

- మెరుగైన వైద్య సేవలు అందిస్తాం
- రంగారెడ్డి జిల్లా వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు
- జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్ రావు

4లో...

పిల్లల ఆరోగ్యం పట్ల పెద్దలు శ్రద్ధ వహించాలి

మారుతున్న కాలంతో పాటు మన ఆరోగ్య నియమాలు కూడా మార్చుకోవాలని, పిల్లల ఆరోగ్య విషయం లో పెద్దలు శ్రద్ధ వహించాలని శ్రీపాధ్ హాస్పిటల్ చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీపాద్ కుమార్ అన్నారు. ఇంటర్నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా అయన మాట్లాడారు...

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

- ఆర్గానిక్ పదార్థాలనే వాడేలా ప్రోత్సహించాలి : డాక్టర్ శ్రీపాద్ కుమార్



నేడు సమాజంలో అన్ని వస్తువులు మొత్తం కలుషితం అయ్యాయని, ఆరోగ్యంగా ఉండాలంటే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా చిన్న పిల్లలకు జంకు ఫుడ్ పెట్టకూడదని, చిప్స్, మైదా పిండి పదార్థాలు, బిస్కెట్లు, కూల్ డ్రింక్స్, భర్గర్ల వంటివి అసలు అలవాటు చేయకూడదన్నారు. మైదా పిడి పదార్థాలు స్మోకింగ్ కంటే కూడా ఎక్కువ ప్రమాదమని, కూల్ డ్రింక్స్‌ను అసలు వాడకూడదన్నారు. వీటివల్ల చిన్నప్పటి నుండే రక్త హీనత వంటివి, థైరాయిడ్ వంటి రోగాలు వస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా మొబైల్ ఫోన్లు పిల్లలకు ఇవ్వకూడదని, వాటిలోని రెడీయేషన్ వల్ల బ్రెయిన్ పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని, వాటివల్ల డిప్రెషన్ లోకి వెళ్లి ఆత్మహత్య చేసు కున్న సందర్భా లున్నాయని కాబట్టి వాటికి దూరంగా ఉం డాలని సూచించారు. రానున్న ముందు తరాలకు చాలా ప్రమా దం పొంచివున్నందున మొబైల్ ఫోన్ లను వీలైనంత వరకు వాడకపోవడమే మంచిదన్నారు. వాటివల్ల ఎడక్ట్ అయిన వారి కోసం డి అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయ డం చూస్తుంటేనే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు. ఆరోగ్య నియమాలు పూర్తిగా మార్చుకో వాలని, కెమికల్స్, ఫర్టీలైజెర్స్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని, పాలిష్ బియ్యం కాకుండా దంపుడు బియ్యం వాడాలని, మిల్లెట్స్‌ను, ఆర్గానిక్ ఆహార పదార్థాలను వాడాలని కోరారు.

దేశవ్యాప్తంగా ఆర్గానిక్ పంటలపై ప్రజలకు, రైతులకు అవగాహనా కల్పించాలని, వాటిని ప్రోత్సహించాలని సూచించారు. చక్కటి ఆహార నియమాలు పాటిస్తూ, కలుషిత పదార్థాలను, రేడిమెడీ పదార్థాలను పూర్తిగా నిషేదించాలని, ఆకు కూరలు, పండ్లు తీసుకుంటూ వ్యయమాలు చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని ముందు తరాల వారికీ ఆదర్శంగా ఉండాలని సూచించారు.


With Best Compliments from
ఆరోగ్యమే మహాభాగ్యం..
ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి
చేస్తున్న వైద్యులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
మరియు ప్రజలకు ఇవే మా హార్థిక శుభాకాంక్షలు...
Aaron HOSPITAL
EMERGENCY
24 HOUR
SERVICE
Aaron Hospital
Manchirevula 'X' road, Narsingi Municipality, Rangareddy, Hyd


డాక్టర్స్ డే శుభాకాంక్షలు
Happy Doctor's Day
ఆరోగ్యమే మహాభాగ్యం
నిరంతరం ప్రజల సేవలో,
వచ్చే రోగులకు నిత్యం సేవలందిస్తున్న
వైద్యులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
అభిమానులకు
మరియు ప్రజలకు
డాక్టర్స్ డే సందర్భంగా
ఇవే మా శుభాకాంక్షలు...
డా॥ జి. శ్రీధర్ గౌడ్
శ్రీ బాలాజీ క్లినిక్
గ్రా॥ నాగర్‌గూడ క్రాస్‌రోడ్, మం॥ షాబాద్, రంగారెడ్డి జిల్లా


Happy Doctor's Day
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డా॥ మహమ్మద్ గోస్
ఖాజా గరీబ్ నవాజ్ క్లినిక్
డా॥ మహమ్మద్ అంజద్
ఖాజా గరీబ్ నవాజ్ దవాఖానా
డా॥ బి. ఆంజనేయులు
శ్రీ సాయి క్లినిక్ షాబాద్
డా॥ జి. వెంకటేష్
శ్రీ మాస్టర్ క్లినిక్ షాబాద్
డా॥ బి. నర్సింలు
శ్రీ యామిని క్లినిక్
డా॥ మహమ్మద్ ఇమ్రాన్
ఖాజా గరీబ్ నవాజ్ క్లినిక్
డా॥ ఎం.డి. ముస్తఫా
ముస్తఫా క్లినిక్
డా॥ జి. బాల్‌రాజు
శ్రవణ్ ప్రథమ చికిత్స కేంద్రం
దన్‌వంతరి గ్రామీణ వైద్యుల సంఘం
అధ్యక్షులు - షాబాద్
July-1
నిరంతరం ప్రజల సేవలో..
రోగులకు నిత్యం సేవలందిస్తున్న
వైద్యులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, అభిమానులకు
మరియు ప్రజలకు డాక్టర్స్ డే
సందర్భంగా మా శుభాకాంక్షలు...
డా॥ సుజాత
శ్రీ క్లినిక్
దన్‌వంతరి గ్రామీణ వైద్యుల సంఘం
షాబాద్, రంగారెడ్డి జిల్లా


Happy Doctor's Day
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
నిరంతరం ప్రజల సేవలో, వచ్చే రోగులకు నిత్యం సేవలందిస్తున్న
వైద్యులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు
మరియు ప్రజలకు డాక్టర్స్ డే సందర్భంగా
మా శుభాకాంక్షలు...
విజయలక్ష్మి హాస్పిటల్
స్త్రీ వైద్య నిపుణులు
డా॥ వి. అనూష రెడ్డి
MBBS DGO DNB
Consultatnt Obstetrics
& Gynecology, Infertility
& Laparoscopy Specialist
Vijaya Laxmi Hospital: Beside, Mahakali Temple, Muchal Road, Ibrahimpatnam, Ranga Reddy -501506
Vanasthali Hospital: Plot No.25&26, Ganesh Temple to SBI Bank road, Vanasthalipuram, Hyderbad.
PH: 7569593991, 9963586499, VANASTHALI HOSPITAL PH: 9052676108, 9052675108


డాక్టర్స్ డే శుభాకాంక్షలు
నిరంతరం ప్రజల సేవలో, వచ్చే రోగులకు నిత్యం సేవలందిస్తున్న వైద్యులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు మరియు ప్రజలకు
డాక్టర్స్ డే సందర్భంగా మా శుభాకాంక్షలు...
Happy Doctor's Day
డా॥ బి. సంపత్ కుమార్
శ్రీ బాలాజి సిటి స్కాన్ సెంటర్
All kinds of Ct Scans will be done in lowest prices in tandur
Sri Balaji Nursing Home, C.C.I. Road, Tandur
For Appointment: 9948066716, Ph: 08411-273888


RAMA DEVI HOSPITAL
Thukkuguda, Maheswaram Mandal, Ranga Reddy District
Contact: 9959899448.
July-1
HAPPY DOCTORS' DAY
Happy Doctor's Day
నిరంతరం ప్రజల సేవలో, వచ్చే రోగులకు నిత్యం సేవలందిస్తున్న
వైద్యులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు
మరియు ప్రజలకు డాక్టర్స్ డే సందర్భంగా మా శుభాకాంక్షలు...

ప్రాణ రక్షకుడు వైద్యుడు

- నిరంతర శ్రామికుడు సెలవు లేని సేవకుడు
- వైద్య పితామహుడు 'బిసి రాయ్'
- నేడు జాతీయ డాక్టర్స్ డే

మానవ సేవే మాధవ సేవ అనే నానుడి వైద్యుల నుంచి పుట్టిందని గర్వంగా చెప్పవచ్చు. ప్రజలకు కనిపించని భగవంతునికి కంటే ఆరోగ్యం బాగుచేసిన వైద్యుడినే భగవంతునితో సమానంగా ఆరాధిస్తారు. అలాంటి దార్శనికతకు నిలువెత్తు నిదర్శం బిసి రాయ్. అందుకే ఆయన చరిత్రలో చిరస్మరణీయులుగా చిరస్థాయిగా నిలిచారు. అలాంటి గొప్ప మహానుభావుడి అడుగుజాడలలో నడిస్తే జీవితానికి, వైద్య రంగానికి సార్థకత ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. పవిత్రమైన వైద్య వృత్తిని చేపట్టిన నేటి, రేపటి వైద్యులు, వైద్యులను ఆరాధిస్తున్న ప్రజల కోసం డాక్టర్స్ డే ప్రాముఖ్యత గురించి నవతెలంగాణ ప్రత్యేక కథనం..

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే మహోన్నతమైన సంకల్పం గల గొప్ప వ్యక్తి డాక్టర్ బిసి రాయ్. డాక్టరు బిదాన్ చంద్రరాయ్ వైద్య పరంగానేగాక రాజకీయంగాను ప్రతిభను కనపరిచిన మానవతావాదిగాను, ప్రజ్ఞాశాలిగా చెప్పవచ్చు. ఆయన జీవితంలో వైద్య, రాజకీయ రంగాల్లో ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించారు. తన జీవితాన్ని వైద్యరంగానికి అంకితమిచ్చిన మహోన్నత వ్యక్తి బిసి రాయ్ జన్మదినం, వర్ధంతి సందర్భంగా వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నాం. అలాంటి మహోన్నత వ్యక్తిని గుర్తు చేసుకోవడం సముచితంగా ఉంటుంది. వైద్య వృత్తిని పవిత్రంగా భావించిన డాక్టర్ బిసిరాయ్ జాతిపిత మహాత్మాగాంధీకి వ్యక్తిగత వైద్యునిగా పని చేశారు. ప్రజలకు వైద్యం అందించడాన్ని జీవితాశయంగా ఎంచుకున్నారు. బీహార్ రాష్ట్రంలోని బంకిపూర్‌లో ప్రకాష్‌చంద్రరాయ్, అగోరకామినీదేవి దంపతులకు రాయ్ 1882 జులై 1న జన్మించారు. ఆయన 1906లో ఎల్ఎంఎస్ ఉత్తీర్ణుల య్యారు. 1908లో ఎమ్‌డి పాసయ్యారు. 1911లో ఎఫ్ఆర్‌సిపి పరీక్ష, అదే సంవత్సరంలో ఎఫ్ఆర్‌సిఎస్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. మాతృదేశానికి తిరిగొచ్చి గ్రామీణ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ కలకత్తా యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్‌గా బాధ్యతలను నిర్వహించారు. 1922 నుంచి 1929 వరకు కలకత్తా మెడికల్ జర్నల్‌కు ఎడిటర్‌గా పనిచేశారు. 1929-30 సంవత్సరంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేశారు. 1931లో కలకత్తా కార్పొరేషన్‌కు మేయర్‌గా ఎన్నికయ్యారు. 1937-38లో ఐఎంఎ ప్రెసిడెంట్‌గా పని చేశారు. 1938లో బెంగాల్ ప్రావిన్సియల్ కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1940లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండి యాకు ప్రథమ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. 1941 నుంచి 1945 వరకు కలక త్తా యూనివర్శిటీకి వైస్‌ఛాన్సలర్‌గా ఎన్నికయ్యారు. 1947లో ఉత్తరప్రదేశ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. 1948 జనవరి 23న పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. 1962 జులై 1న డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ మృతి చెందారు. ఆయన జీవిత గమనంలోని అనుక్షణం ప్రజా సేవకు ప్రాధాన్యతనిచ్చి మానవతావాదాన్ని చాటిన సేవా ప్రదాత డాక్టర్ బిసి రాయ్‌ని నేడు స్మరించుకుందాం. అయన అడుగు జాడల్లో ప్రతి వైద్యుడి నడిచి ప్రజాసేవలో పాత్ర వహించాలని కోరుకుందాం.



వైద్యం సేవా దృక్పథం

- మెరుగైన వైద్య సేవలు అందిస్తాం
- సీజన్ వ్యాధుల నివారణలో ప్రత్యేక చర్యలు
- రంగారెడ్డి జిల్లా వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభకాంక్షలు
- జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్ రావు

'వైద్య వృత్తి సేవా దృక్పథంతో కూడినది. ఒక రోగి ప్రాణానాన్ని కాపాడితే. ఓ ప్రాణానికి జీవం పోశామన్న సంతృప్తిని కల్పిస్తుంది వైద్య వృత్తి. వైద్య రంగంలో వ్యాపారులు చేరి ప్రస్తుతం కమర్షియల్‌గా మారుస్తున్నారు. డాక్టర్స్‌లో చైతన్యం రావాలి. వైద్యాన్ని సేవా దృపథంతోనే చూడాలి' అని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారిని డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా ముచ్చటించారు.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి

ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు జిల్లాలో వైద్యశాఖ ప్రత్యేక చొరవ తీసుకుంటుంది. ప్రత్యేక తెలంగాణలో సీఎం కేసీఆర్ తీసుకువచ్చిన కేసీఆర్ కిట్టుతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెరుగుతున్నాయి. పీహెచ్‌సీ సెంటర్లల్లో కూడా మెరుగైన సేవలతో ప్రసవాలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. సిజేరియన్ తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకని ఆశావర్కర్లు, ఏఎన్ఎమ్‌లతో గర్భిణులకు అవాహన కల్పిస్తూ.. సిజేరియన్ తగ్గించేందుకు కృషి చేస్తున్నాం.

సీజనల్ వ్యాధుల ప్రత్యేక సర్వే

ప్రస్తుతం వర్షా కాలం కావాడంతో సీజనల్ వ్యాధులు ప్రబలించకుండా. నివారణ చర్యలు చేపడుతున్నాం. ప్రస్తుతం సీజన్లు వ్యాధులపై సర్వే చేపడుతూ ఆశావర్కర్లు, వైద్య బృందం ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పిస్తున్నారు. డయేరియా వ్యాధి, మలేరియ వ్యాధులను నివారించేందుకు రోగులను ట్రేజ్ చేసిన మెరుగైన వైద్యం అందించి. వ్యాధి విస్తరించకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. చిన్న పిల్లల్లో 0-5 ఏండ్ల పిల్లలో అతిసార వ్యాధి లక్షణాల గుర్తించి వారికి వైద్యం అందిస్తున్నాం.

సీజనల్ వ్యాధులకు సంబంధించి మందులు అందుబాటులో ఉన్నాయి.

జిల్లాలో 33 పీహెచ్‌సీ కేంద్రాలు, 11 కమ్యూనిటి హెల్త్ సెంటర్లు, రెండు ఏరియా ఆస్పత్రులు ఉన్నాయి. ప్రతి వైద్య కేంద్రంలో సీజనల్ వ్యాధులకు సంబంధిన వైద్య సేవలు అందుబాటుల్లో ఉన్నాయి. మందులు కూడా సరిపడ ఉన్నాయి. సీజనల్ వ్యాధి లక్షణాలు ఉన్న రోగులు అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్యం చేయించుకోవచ్చు. జిల్లాలో వైద్యు కొరత కొంత ఉన్నప్పటికీ ఉన్న స్టాఫ్‌తో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం.



మెరుగైన ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా టాప్

ప్రభుత్వం ఏ కార్యక్రమం తీసుకున్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో రంగారెడ్డి జిల్లా వైద్య బృందం ముందంజలో ఉంటుంది. కంటి వెలుగు ప్రాజెక్టులో రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో నిలిచింది. వాక్సినేషన్ ప్రక్రియలో జిల్లాలో ముందంజ లో నిలిచింది. జిల్లాలో స్థానిక నివాసితులతో పాటు. వలస కార్మికులు ఇక్కడ ఎక్కువగా ఉంటారు. వారందరిని గుర్తించి వాక్సినేషన్ పూర్తి చేయడం ఛాలెంజింగ్‌తో కూడిన విషయం అయినప్పటికీ. వైద్య బృందం విజయవంతగా పూర్తి చేసింది. కంటి వెలుగు ప్రాజెక్టుల్లో రంగారెడ్డి జిల్లా ఉత్తమ అవార్డ్‌ను అందుకుంది. ఇలా ప్రభుత్వం వైద్య రంగంలో ఏ ప్రాజెక్టు తీసుకువచ్చినా మంచి ఫలితాలను తీసుకురావడంలో జిల్లా వైద్యశాఖ బృందం ప్రత్యేక కృషి కనపడుతుంది.

వైద్య వృత్తి సేవాభావంతో చూడాలి

మానవ సేవే.. మాధవ సేవ అన్నది.. డాక్టర్ వృత్తికే సాధ్యం.. కానీ ప్రస్తుతం మానవత్వమన్న మరిచి... వైద్యాన్ని ఆర్థిక అంశాలతో ముడిపెట్టడంతో వైద్య వృత్తిపై ప్రజలకు నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉంది. డాక్టర్స్ తమ వృత్తి గౌరవాన్ని కాపాడుకోవాలి. వైద్య రంగంలో కార్పొరేట్ శక్తులు చొరబడటంతో వైద్యం వృత్తి కలుషితమవుతోంది. కార్పొరేట్ వైద్య వృత్తి నుంచి డాక్టర్ అప్రమత్తంగా ఉండాలి. డాక్టర్స్ పై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని, విశ్వసాన్ని వమ్ముచేయకుండా మెరుగైన వైద్య సేవాలు అందించి ఎంతో మంది ప్రాణాలకు జీవం పోయాలి. డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్స్ అందరికీ శుభకాంక్షలు.





వ్యక్తిగత శుభ్రతతో రోగాలు దూరం

- డాక్టర్ సంపత్‌కుమార్



వ్యక్తిగత, పరిసరాల శు భ్రతతో అంటు వ్యాధులను దూరం చేయవచ్చని శ్రీ బాలజీ నర్సింగ్ హెూమ్ ఆస్పత్రి డాక్టర్ సంపత్‌కుమార్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు...

నవతెలంగాణ-తాండూరు

సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు ఎప్పటికప్పుడు వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సీజన్‌లో ఎక్కువగా వచ్చే వ్యాధులు మలేరియా, టైపాయిడ్, అతీసార, శ్వాసకోశ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంట రన్నారు. తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఈ రోగాల నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చ న్నారు. ఈ మూడు నెలల కాలం పాటు ప్రతి ఒక్కరూ కాచీ చల్లార్చిన నీటిని తాగితే సగం రోగాలు దూరమవుతాయ న్నారు. ఈ సీజన్‌లో అతీసార వచ్చిందంటే సంబంధిత రోగిని ఆస్పత్రికి తరలించాలన్నారు. సకాలంలో చికిత్స అందకుంటే రోగి మృతి చెందే అవకాశాలు ఉంటాయన్నారు. ప్రజలు అతీసార వ్యాధి పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ఎక్కువ రోజులు నిరసంగా ఉంటే మలేరియా, టైపాయిడ్‌కు దారి తీస్తుందన్నారు. ఈ రెండు వ్యాధులు కూడా ప్రాణాంతకంగా పరిగణిస్తారని తెలిపారు. ఈ వ్యాధుపట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చాన్నారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డాక్టర్స్ డే సందర్భంగా వైద్యరంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలకు చేరువలో తాండూర్ జిల్లా ఆస్పత్రి



- మెరుగైన వైద్యం అందించేందుకు డాక్టర్ల కృషి
- కార్పొరేట్‌కు ధీటుగా శానిటేషన్ పనులు
- ప్రతీ ఆదివారం పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్
- ప్రభుత్వం వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం
- ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవిశంకర్

తాండూరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తోంది. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆస్పత్రి డాక్టర్లు నిరంతరం కృషి చేస్తున్నారు. ఆస్పత్రికి రోజు 500 నుండి 800 మంది రోగులు వస్తుంటారు. ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవిశంకర్ ప్రత్యేక కృషి చేస్తున్నారు.

నవతెలంగాణ-తాండూరు

తాండూరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ రవి శంకర్ ఉద్యోగ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఆస్పత్రిలో ప్రతి ఆదివారం ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శానిటేషన్ పనులను ఎప్పటికప్పుడు మెరుగు పరుస్తున్నారు. శానిటేషన్ పనులనుతో ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి కార్పొరేట్ ఆస్పత్రిని తలపిస్తోంది. పరిసరాలు, గదులను, మరుగుదొడ్లను శుభ్రం చేసి ప్రజల మన్ననలు పొందుతున్నారు.



ఆస్పత్రిలో పనిచ ేసే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సిబ్బందిని ప్రోత్సహిస్తున్నారు. ఆస్పత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నారు. అప్పుడే పుట్టిన నవజాత శిశువులకు వైద్యం అందించేందుకు ఆస్పత్రి సిబ్బంది ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారు. పుష్పగిరి కంటి ఆస్పత్రి సౌజన్యంతో వివిధ రకాల వైద్య సేవలను ఆస్పత్రిఉపయోగించుకుంటుంది. నెలలు నిండకుండా పుట్టిన శిశువులతో పాటు బరువు తక్కువ ఉన్న పసికందులకు కంటి సమస్యలు రాకుండా వైద్య సేవలు కొనసాగిస్తున్నారు. నవజాత శిశువు సంజీవని కేంద్రంలో చిన్నారులకు రెటీనా సమస్యలకు చికిత్సలు అందిస్తున్నారు. జిల్లా ఆస్పత్రిలో అందుబాటులోకి వచ్చినా వైద్య సేవలను నిరంతరం కొనసాగించేందుకు వైద్య సిబ్బంది ప్రత్యేక శిక్షణ వైద్య సేవలు అందిస్తున్నారు. చిన్నారుల్లో అంధత్వం నియంత్రణ కోసం జిల్లా ఆస్పత్రిలో మెరుగైన సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఆ ఆస్పత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందడంతో పలువురు హర్ష వ్యక్తం చేస్తున్నారు. అందరి సహకారంతో ప్రభుత్వ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవిశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులకు, వైద్య సిబ్బందికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.





శ్రీ చంద్ర మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో 24 గంటలు వైద్య సేవలు





- డాక్టర్ భరత్ వర్ధన్‌రెడ్డి
- డాక్టర్స్ డే శుభాకాంక్షలు

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి శ్రీ చంద్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో 24 గంటలు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని శ్రీ చంద్ర మల్టీస్పెషల్టి హాస్పిటల్ ఎండీ, ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ భారత వర్ధన్ రెడ్డి, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ నారితారెడ్డి అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా వారు నవతెలంగాణకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో నిరంతరం ప్రజలకు వైద్య సేవలు అందించడంలో శ్రీ చంద్ర హాస్పిటల్ ముందంజలో ఉందని వారు తెలిపారు. అధునాతనమైన పరికరాలతో శస్త్ర చికిత్సలు అందిస్తున్నామని అన్నారు. ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యాన్ని అంది స్తున్నామని వారు తెలిపారు. అన్ని విభాగాలలో అనుభవజ్ఞులైన డాక్టర్లతో నిరంతరం ప్రజలకు అందుబాటులో వైద్య సేవలను ఉంచుతున్నామని వారు అన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగుల శ్రేయస్సు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని వారు తెలిపారు. వర్షాకాలంలో చిన్నారులకు వచ్చే వ్యాధుల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. నేటి పరిస్థితులు ఆరోగ్యం చాలా ముఖ్యమైన విషయం ఎన్ని పనులు ఉన్నా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని.. అప్పుడే ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉంటామని వారు తెలిపారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి రోగులకు వైద్యం అందించమని వారు గుర్తు చేశారు. తమ హాస్పిటల్‌లో 24 గంటలు గైనకాలజిస్ట్ సేవలు అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు. పవిత్రమైన వైద్య వృత్తిలో ఉండడం అదృష్టంగా భావిస్తున్నామని వారు తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా వైద్యరంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- 24 గంటలు అందుబాటులో ఉంటాం
- డాక్టర్ చంద్రకాంత్



ప్రస్తుతం వర్షాకాలంలో సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ చంద్రకాంత్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు..

నవతెలంగాణ-పరిగి

నేటి ఆధునిక ప్రపంచంలో ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవడం లేదని అన్నారు. దీనితో ప్రతి ఒక్కరూ ఏదో ఒక వ్యాధి బారిన పడుతున్నారని తెలిపారు. దీనితో ఇప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు ఎక్కువగా ప్రబలే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాకాలంలో వేడి నీరు తీసుకోవాలని తెలిపారు. పౌష్టిక విలువలతో కూడిన ఆహారం తినాలని అన్నారు. తమ హాస్పిటల్లో అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. 24 గంటలు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా బీపీ, షుగర్, పక్షవాతం, తదితర వ్యాధులకు వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా వైద్యరంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా సేవలో భవాని క్లినిక్

- అందరికీ అందుబాటులో మెరుగైన వైద్య సేవలు
- ప్రజాసేవలో ఉన్న తృప్తి మరొకటి లేదు
- మాజీ సర్పంచ్ డాక్టర్ జానకీరాం చౌహాన్



నవతెలంగాణ-కుల్కచర్ల

కుల్కచర్ల కేంద్రంలో భవాని క్లినిక్ నిరంతరం ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ముందంజలో ఉంది. మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ డాక్టర్ జానకీరాం చౌహాన్ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైనా వైద్యం అందిం చేందుకు కృషి చేస్తున్నారు. ఆస్పత్రికి వచ్చే రోగుల శ్రేయస్సు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రజల మన్ననలు పొందుతున్నారు. డాక్టర్ డేను పురస్కరించుకుని నవ తెలంగాణతో కుల్కచర్ల మాజీ సర్పంచ్, డాక్టర్ జానకిరాం చౌహాన్ మాట్లాడారు.. భవాని క్లినిక్‌కు వచ్చే పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు. ప్రజలను కాపాడడంలోనే తమకు సంతృప్తి ఉంటుందని తెలిపారు. తమ ఆస్పత్రికి వచ్చిన వారికి అన్నీ రకాల సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. నిత్యం రోగులకు అందుబాటులో ఉంటూ వారు త్వరగా కోలుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా వైద్యరంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

వెన్నునొప్పి తగ్గదా...

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

వెన్నుకు నొప్పి కలిగితే.. మనిషి మనుగడకే ఆటంకం ఏర్పడుతుంది. అందుకే వెన్నును జాగ్రత్తగా చూసుకోవాలి. నొప్పి వంటి సమస్యలొస్తే వైద్యుని సంప్రదించాలి. ఆహార నియమాలు, నిల్చునే ప్రక్రియ, రోజువారీ వ్యాయామం వంటి అంశాలు ఆరోగ్యకరమైన వెన్నుముకకు దోహదపడతాయి. మారిన జీవన శైలితో పాటు వెన్ను నొప్పితో బాధపడే వారు సంఖ్య కూడా పెరుగుతోంది. అందుకే ఆ సమయంలో జాగ్రత్త అవసరం. వెన్నునొప్పి, ఇతర వెన్నెముక సమస్యలకు ప్రస్తుతం మంచి శస్త్ర చికిత్స పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. కొందరిలో కుంటుంబం లోనే సాధారణంగా వెన్నునొప్పులు ఎక్కువగా ఉంటాయి. యాంకిలో జింగ్ స్పాండిలైటిస్, న్యూరో పెట్రామాటిస్, స్కోలియోసిస్, మెదడులోగాని, వెన్నుపుసలలో గాని ఉంటే కొన్ని ఆసాధారణత(అనామలీ)ల వల్ల వెన్నునొప్పి వస్తుంది. ఈ తరహా సమస్యలు పుట్టుకతో వచ్చే లోపాల కారణం గానూ వస్తాయి. దగ్గరి బంధువులను పెండ్లి చేసుకోవడం అన్నది ఈ తరహా సమస్యలకు ఎక్కువగా దోహదపడుతుంది. పిల్లలు స్కూల్‌బ్యాగ్ మోస్తున్న సమయంలో వాళ్ల భుజాలు పై ఒత్తిడి పడుతుంది. దీని వల్ల కూడా వెన్నునొప్పి రావచ్చు. అయితే ఆ కారణంగానే పిల్లలకు వెన్నునొప్పి వస్తుందనే అవంశంపై ఇప్పటికీ ఒక స్పష్టత లేదు. వారి సామర్థ్యం కన్నా, ఎక్కు భారాన్ని మోసే సమయంలో ఒకటీ, రెండు తరాల తర్వాతి వారికి వెన్ను నొప్పి వస్తుంది.

ఎముక బలహీనమైపోతే ఎముక బలహీనమైపోయే అస్టియేపోరోసిస్, అస్టియో మలేసియా వంటి వ్యాధులు ఇప్పుడు బాగా పెరుగుతున్నాయి. దాంతో వచ్చే సమస్యలైన ప్రాక్చర్లు, ఇతర కాంప్లికేషన్స్ ఎక్కువ పైగా పొట్ట తగ్గించడానికి చేయించుకునే బేరియాట్రిక్ సర్జరీలతో కార్షియం, విటమిన్ డి వంటి సప్లిమెంట్లు సరిగా అందకపోవడం వల్ల కూడా ఎముక సాంద్రత కోల్పోయి, ఇలాంటి సమస్యలు వస్తుంటాయి. అంతుకే వెన్నునొప్పి నివాణకు పూరి పోషకాలూ అందేలా చుడటం కూడా అవసరం. స్టెరాయిడ్స్, థైరాక్సిన్, గ్రోత్ హర్మోన్స్, కీమోథెరపీ వంటి సందర్భాల్లోనూ ఎముకలపై వాటి ప్రభావం ఉంటుంది. వెన్నెముక కూడా దానికి మినహాయింపు కాదు. సర్వేకల్‌డిస్క్ చాలా సందర్భాల్లో మెడ దగ్గర నుంచి భూజానికి నొప్పి వంటి సమస్య కనిపిస్తుంది.. ఇలాంటి సందర్భాల్లో భుజం నుంచి చేతి వేళ్ల వరకూ కాస్త బలహీనంగా మారినట్లుగా కూడా అనిపించవచ్చు. వెన్నెముకలలోని డిస్కులు ఒకదానిలో మరొకటి ఒత్తుకోవడం వల్ల ఈ సమస్య రావచ్చు. దాన్ని సర్వైకల్‌డిస్క్ ప్రొటాన్స్ అంటారు. దీని వల్ల వెన్నుల్లో కొన్ని శాశ్వత (ఇర్రివర్సిబుల్) మార్పులు రావచ్చు. అందుకే కొన్ని సందర్భాల్లో ముందుగానే సమస్యను కనుకొన్ని, తగిన చికిత్స తీసుకోవడం అవసరం. మరికొన్ని సందర్భాల్లో వెన్నులో నొప్పి, వీపునకు పైభాగంలో మెడ వద్ద ఉన్న వెన్నుపూసలలో నొప్పితోనూ రావచ్చు. ఇలాంటి ఈ సందర్భాల్లో మందులు కూడా పనిచేయనప్పుడు అత్యంత సునిశితంగా నిపుణులు శస్త్ర చికిత్స చేస్తారు. కొన్ని సందర్భాల్లో వెన్ను పూసలలో దేనికైనా దెబ్బ తగలడం వల్ల అవి ఉన్న స్థానిక నుంచి వక్కకు జరగొచ్చు అలాంటప్పుడు కూడా మున్ముందు సరాలకు సంబంధించిన కొన్ని సమస్యలను నివారించడానికి అత్యవసరంగా వెన్నుకు శస్త్ర చికిత్స చేయాల్సి వస్తుంది.

తాండూరు జిల్లా ఆస్పత్రిలో రికార్డు స్థాయి డెలివరీలు



తాండూరు పట్టణ కేంద్రంలోని జిల్లా ఆస్పత్రిలో నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది నిరంతరం కృషి కషి చేస్తున్నారు. మాతా శిశు ఆస్పత్రిలో మహిళలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా కాన్పులు చేస్తున్నారు. ఇందుకు నిదర్శనమే ఒక్కరోజులో 22 కాన్పులు చేయడం. మాత శిశు ఆస్పత్రిలో వైద్యులు ఒక్కరోజులో 22 కాన్పులు చేసి రికార్డు సృష్టంచారు. అందులో 18నార్మల్ డెలివరీలు, 4 సిజేరియన్ చేశారు. గతంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచారు.

నవతెలంగాణ-తాండూరు

- ఒక్క రోజులోనే 22 కాన్పులు
- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న మాతా శిశు ఆస్పత్రి
- వైద్యుల కృషికి అభినందనల వెల్లువ
- రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు



పట్టణ కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ మాత శిశు ఆస్పత్రి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నది. గతంలో ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాలంటే భయపడే గర్భిణీలు నేడు ప్రయివేట్‌కు వెళ్లకుండా నేరుగా ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి వైద్య సేవలు పొందుతున్నారు. మాతా శిశు ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్యులు నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఆస్పత్రికి వచ్చిన ప్రతి గర్భిణీకీ నార్మల్ డెలివరీ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. తాండూర్‌లో వైద్యులు చేస్తున్న కృషికి ప్రజలు మాతా శిశు ఆస్పత్రికి క్యూ కడు తున్నారు. ప్రభుత్వం కూడా మాతా శిశు ఆస్పత్రికి కావాల్సిన సదుపాయాలను అందిస్తూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తోంది.

తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఎప్పటికప్పుడు వైద్యుల్లతో మాట్లాడుతూ ఆస్పత్రికి కావాల్సిన సదుపాయాలను సమకూర్చుతున్నారు. గతంలో ప్రభుత్వాస్పత్రికి వెళ్లాలంటే భయపడే ప్రజలు నేడు మాతా శిశు ఆస్పత్రి సేవలే మెరుగ్గా ఉన్నాయని కితాబు ఇస్తున్నారు.

కేంద్రంలోని మాత శిశు ఆస్పత్రిలో వైద్యులు చేస్తున్న కృషికి పలువురు నాయకులు, ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు. నిరుపేదలకు వై ద్యం అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి అధికారులు నిబద్ధతో పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. మాతా శిశు ఆస్పత్రిలో వైద్యులు అందిస్తున్న వైద్య సేవలకు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వైద్య సిబ్బంది కృషితోనే ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నాం



తాండూరులోని ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల కృషి ఫలితంగానే నిరుపేదలకు మెరు గైన వైద్యం అందిస్తున్నాం. రాష్ట్రంలో డెలివరీలో తాండూరు మాత శిశు ఆస్పత్రి మొదటి స్థానంలో నిలుస్తుంది. ఆస్పత్రికి వచ్చిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక జాగ్రత్త తీసుకుంటూ వైద్య సేవలు అందిస్తున్నాం. మాతా శిశు ఆస్పత్రిలో సాధ్యమైనంత వరకూ నార్మల్ డెలివరీలు చేసేందుకు వైద్య సిబ్బంది కషి చేస్తున్నారు. తప్పనిసరి అయితేనే సిజేరియన్ చేస్తున్నారు.

– డాక్టర్ రవిశంకర్, ఆస్పత్రి సూపరింటెండెంట్

వైద్యుల సేవలు అభినందనీయం



తాండూరు ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల సేవలు అభినం దనీయం. తాండూర్‌లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. గతంలో తాండూరు ఆస్పత్రికి వచ్చేందుకు భయపడిన ప్రజలు నేడు ప్రభుత్వ ఆస్పత్రి వైద్య సేవలు కావాలని వైద్యం చేయించుకుంటున్నారు. మాతా శిశు ఆస్పత్రిలో వైద్య సిబ్బంది బాగా పనిచేసి రికార్డు స్థాయిలో కాన్పులు చేయడం అభినందనీయం.

– పైలెట్ రోహిత్ రెడ్డి, ఎమ్మెల్యే





పిల్లల ఆరోగ్యం పట్ల తల్లీదండ్రులు జాగ్రత్త వహించాలి

- డాక్టర్ శిల్పిక
- డాక్టర్స్ డే శుభాకాంక్షలు



పిల్లల ఆరోగ్యం పట్ల తల్లీదండ్రులు తగిన జాగ్రత్తలు వహించాలని డాక్టర్ శిల్పిక అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆమె నవతెలంగాణతో మాట్లాడారు.. ప్రతి ఒక్కరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-తాండూరు

పిల్లల ఆరోగ్యం పట్ల తల్లీదండ్రులు నిరంతరం తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారన్నారు. పిల్లలు పుట్టిన వెంబడి తల్లీపాలు పట్టించడం ద్వారా పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పిల్లలు పుట్టిన వెంబడే తప్పని సరిగా తల్లీపాలు తాగించాలన్నారు. డాక్టర్ల సలహాలు, సూచనాలు పాటించడం ద్వారా పిల్లకు రోగాలు దరిచేరకుండా ఉంటాయన్నారు. పిల్లలను తల్లీ దండ్రులు నిరంతరం జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 5 సంవత్సరాల వరకు పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు. వర్షాకాలంలో వ్యక్తిగత శుభ్రత,పరిసరాల శుభ్రంగా ఉంచాలన్నారు. తల్లీ ఆరోగ్యంగా ఉన్నప్పుడే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఎదిగేందుకు అవకాశం ఉందన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా వైద్యరంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

చిన్నారులకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం

- డాక్టర్ అంబ ప్రసాద్



చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్ అంబ ప్రసాద్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో ఆయన మాట్లాడారు..

నవతెలంగాణ-పరిగి

చిన్నారుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రస్తుతం వర్షం కాలంలో సీజన్ వాయువులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇంటి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పరిగి పట్టణ కేంద్రంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశంతో అధునాతన సౌకర్యాలతో బహార్‌పేట్‌లోని విజ్ఞాన్ జూనియర్ కళాశాల పక్కన అపూర్వ హాస్పిటల్ ఏర్పాటు చేశామని తెలిపారు. మా హాస్పిటల్ లో హెర్నియా, హైడ్రోసిల్, ఫైల్స్, ఫిషర్, అపెండిక్స్, గల్ బ్లాడర్‌లో రాళ్ళు, కణతలు, అల్సర్, గ్యాంగ్రీన్, డయాబెటిక్ ఫూట్, వారికోస్ వెయిన్స్, సున్నతి ఆపరేషన్, యాక్సిడెంట్, ట్రామాకేర్ వంటి సేవలందిస్తున్నాం. ముఖ్యంగా డయాలసిస్‌కు సంబంధించి రక్తం శుభ్రం చేసేందుకు ఏ-వి ఫిస్టులా లాంటి ప్రత్యేక సౌకర్యాలు ఉన్నాయి. దీర్ఘకాలిక గాయాలకు ప్రత్యేక చికిత్స అందిస్తాం. చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నాం. పుట్టిన ఆరు నెలల వరకు పిల్లలకు తల్లిపాలు పట్టించాలని తెలిపారు. ఆరు నెలల తర్వాత ఉగ్గు,పండ్లు, సోనా, పప్పు వంటి పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని తెలిపారు. చిన్నపిల్లలకు టీ తాగించకూడదు, బయటి ఆహారం పెట్టకూడదు అన్నారు. సీజన్ వ్యాధులు ప్రబలకుండా దోమతెరలు వాడాలని అన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో నిమోనియా వంటివి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. చల్లటి ఆహార పదార్థాలు తీసుకోకూడదు. ప్రాణాయామం వంటి వ్యాయామాలు కూడా చేయాలి.

చిన్నారుల ఆరోగ్యంపై తగు శ్రద్ధ వహించాలి

- డాక్టర్ అభిలాష్ బీఏఎంఎస్

చిన్నారులకు వైద్య సేవలు అందించడంలో ముందుంటామని డాక్టర్ అభిలాష్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో ఆయన మాట్లాడారు..

నవతెలంగాణ-పరిగి



ప్రజలందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. పరిగి పట్టణ కేంద్రంలోని మార్కెట్ రోడ్‌లో చిన్నారులకు వైద్య సేవలను అందించాలని ఉద్దేశంతో అమ్మ క్లినిక్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. 24 గంటలు అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా స్త్రీలు,గర్భిణీలకు, పిల్లలు కానీ వారికి కూడా ప్రత్యేక చికిత్స అందిస్తున్నామని అన్నారు. పుట్టిన పిల్లలకు వెంటనే మురుగు పాలు తాగించాలని సూచించారు. ఆరు నెలల తర్వాత ఉగ్గు తినిపించాలని అన్నారు. సంవత్సరం పూర్తయిన తర్వాత పిల్లలకు పౌష్టిక విలువలతో కూడిన ఆహారం అందించాలని, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, గుడ్లు వంటివి అందించాలని తెలిపారు. చిన్నారుల వయసును బట్టి బరువు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో చిన్నారులకు వేడి నీళ్ల అందించాలని, విష జ్వరాలు ప్రబలకుండా దోమతెరలను ఏర్పాటు చేయాలని సూచించారు. సీజన్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా చిన్నారుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.

ప్రాథమిక వైద్యం మరింత బలోపేతం కావాల్సిందే

- నియామకాలపై దృష్టి సారించాల్సిందే

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం జరగకుండా ఆ సమాజం ప్రగతిని సాధించలేరనేది సత్యం. కరోనా మహమ్మారితో ప్రపంచవ్యాప్తంగా ఆర్థికంగా బలంగా ఉన్న దేశాలకు సైతం మహమ్మారి దెబ్బకు వణికి పోవడం, ప్రజారోగ్య వ్యవస్థ బలంగా ఉన్న దేశాలు ధీటుగా ఎదుర్కోనడం కండ్ల ముందు సాక్షాత్కరించిన దశ్యం. ఈ నేపథ్యంలో ఆయా ప్రభుత్వాలు ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తించాయి. అదే క్రమంలో రాష్ట్రం ప్రభుత్వ వైద్యవ్యవస్థను బలోపేతం చేసేందుకు పూనుకున్నది. ప్రభుత్వం తీసుకుంటున్న అనేక చర్యలు, కార్యక్రమాలు పలువురి ప్రశంసలు అందుకుంటున్నాయి. అదే సమయంలో ప్రాధాన్యతలను గుర్తించాల్సిన విషయంపై పలు సూచనలు వస్తున్నాయి. వాటిని పరిగణలోకి తీసుకుంటే ప్రజలకు మరింత మేలు జరిగే అవకాశముంది.

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నది. ఇప్పటికే ప్రభుత్వ, ప్రయివేటు మెడికల్ కాలేజీల నుంచి రాబోయే మూడు, నాలుగేండ్లలో ప్రతి ఏడాది 8 వేల మందికిపైగా ఎంబీబీఎస్ పూర్తి చేసుకుని బయటికొచ్చే వారి సేవలను ప్రజలకు ఉపయోగించుకునేలా నియామకాలు చేపట్టాల్సి ఉంటుంది. లేకపోతే ప్రయివేటు లేదా విదేశాలకు ఉపాది కోసం వెళ్లే పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంది.

ప్రభుత్వం తీసుకున్న చర్యలతో ఇప్పటికే రాష్ట్రంలో మాతా, శిశు మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించగలిగింది. వ్యాక్సినేషన్, ఇమ్యూనైజేషన్ కార్యక్రమాల్లోనూ ముందు వరసలో నిలిచింది. అదే సమయంలో ప్రాథమిక వైద్యాన్ని బలోపేతం చేసేందుకు పెద్ద ఎత్తున బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాల వ్యవస్థను తీసుకొచ్చి వైద్యరంగాన్ని మూడంచెల నుంచి ఐదెంచల వ్యవస్థగా మార్చి క్రమబద్ధీకరించే ప్రయత్నం చేసింది. వీటి ద్వారా ప్రజలకు చిన్న, చిన్న రోగాలు వచ్చిన సందర్భాల్లో మందులిచ్చేందుకు ఉపయోగిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివారణ, చికిత్స, పునరావాసం, అవసానదశలో ఉపశమనం (పాలియేటివ్ కేర్) లాంటివి ప్రాథమిక ఆరోగ్య దశలోనే అందేలా చూడాలని సూచించింది. ఆ మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తీర్చిదిద్దితే బాగుంటుందని డాక్టర్లు సూచిస్తున్నారు. ఆరోగ్య అవగాహన, దాని పట్ల ప్రేరణ కలిగిస్తూ, ప్రవర్తనలు, అలవాట్ల వల్ల వచ్చే రోగాల నుంచి బయటపడేందుకు ప్రాథమిక స్థాయిలోనే నిర్మాణం ఉండాల్సిన అవసరముంది. అక్కడి ప్రాథమిక వైద్యమందించే డాక్టర్లకు ఈ మేరకు తగిన శిక్షణ ఇస్తే బాగుంటుంది. ఈ దిశగా కుటుంబంలోని అన్ని వయస్సుల వారి ఆరోగ్యాన్ని చూడగలిగిన ఫ్యామిలీ మెడిసిన్ చదివిన వైద్యుల సేవలను ఉపయోగించుకోవచ్చు. ఇప్పటికే ఫ్యామిలీ మెడిసిన్ (కుటుంబ వైద్యం) చదివిన వారి సేవలను ఉపయోగించుకున్న రాష్ట్రాలు, దేశాల్లో ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థ బలోపేతంగా ఉన్న అనుభవాలున్నాయి. పాఠశాల స్థాయిలోనే ఆరోగ్య అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా కూడా మెరుగైన ఫలితాలుంటాయని నిపుణులు సూచిస్తున్నారు.

ప్రాథమిక ఆరోగ్యానికి ఎక్కువ నిధులు కేటాయించాలి : డాక్టర్ శ్రీనివాస్

ఆరోగ్యరంగ బడ్జెట్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఎక్కువ నిధులు కేటాయించాలని అకాడమీ ఆఫ్ ఫ్యామిలీ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ సూచించారు. ఆస్పత్రుల్లో ప్రసవాలు పెరగడం శుభపరిణాం. మాతా, శిశువుల ఆరోగ్యం, మరణాలను తగ్గించారు. వ్యాక్సినేషన్ ప్రక్రియ లాంటి వాటిలో మంచి ప్రగతి కనిపిస్తున్నది. నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ (ఎన్‌సీడీ) క్లినిక్‌లు నామమాత్రంగా మారాయి. వాటిలో ఉన్న వైద్యులకు బిహేవియర్ ఛేంజ్ కౌన్సిలింగ్ పద్ధతిపై శిక్షణ ఇవ్వాల్సిన అవసరముంది. ఎన్ఎంసీ గుర్తించిన ఫ్యామిలీ మెడిసిన్ రెండు సంవత్సరాల కోర్సును జిల్లా ఆస్పత్రులు, 50 బెడ్లు, 100 బెడ్లు ఉన్న ఆస్పత్రుల్లో ప్రారంభించాలి. ఫ్యామిలీ మెడిసిన్ చేసిన డాక్టర్ల సేవలు ప్రాథమిక ఆరోగ్య సేవల్లో గణనీయంగా ఉపయోగపడతాయి.



ప్రభుత్వ ఆస్పత్రుల్లో పెరిగిన ప్రసవాలు

ప్రభుత్వ ఆస్పత్రి అంటే గతంలో గర్భిణులు వచ్చేవారు కాదు.. ప్రస్తుతం సర్కారు దవాఖానాలో మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు కేసీఆర్ కిట్ల్ పంపిణీ చేయడంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగింది. రాష్ట్రంలో 65 శాతం ప్రసవాల సంఖ్య ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరుగుతోంది. రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య 60 శాతం ఉంది. ప్రభుత్వం ఆస్పత్రుల్లో సిజేరియన్స్‌ను నియంత్రించేందుకు కృషి చేస్తున్నారు.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి



మెరుగైన వైద్యం అందించడమే మా లక్ష్యం





- ఆదర్శ ఆస్పత్రి డాక్టర్ శ్రీకాంత్

గ్రామీణ ప్రాంత ప్రజలతో పాటు పట్టణ ప్రాంత ప్రజలకు, పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే తమ లక్ష్యం అని వికారాబాద్ పట్టణంలోని ఆదర్శ ఆస్పత్రి డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా నవ తెలంగాణ ప్రతినిధి రవీందర్‌తో ఆయన మాట్లాడారు.

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

'ఈ ప్రాంత వాసినైన నేను ఈ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు వికారాబాద్ పట్టణంలో ఆస్పత్రి నెలకొల్పాను. 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకున్నాం. 2021 సెప్టెంబర్‌లో ఆస్పత్రి ఏర్పాటు చేశాం. నాటి నుంచి నేటి వరకు సుమారు 30 నుంచి 40 వరకు వివిధ రకాల ఆపరేషన్లు చేశాం. నార్మల్ డెలివరీ చేయడంలో మా ఆస్పత్రి ముందంజలో ఉంది. ఆపరేషన్ చేయకుండా నార్మల్ డెలివరీ చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఇప్పటివరకు నార్మల్ డెలివరీ చేశాం. స్తోమత లేని రోగులను కూడా ఉచితంగా పరిశీలించి, సూచనలు, సలహాలు ఇస్తున్నాం. రోగాన్ని నిర్ధారించి నాణ్యమైన వైద్యం అందిస్తున్నాం. 24 గంటలు వివిధ రకాల వైద్యులు మా ఆస్పత్రిలో అందుబాటులో ఉంటాయి.

అర్ధరాత్రి వచ్చినా ఎలాంటి రోగినైనా మా ఆస్పత్రిలో పరిశీలించి వైద్యం అందించేందుకు మా వంతు కృషి చేస్తున్నాం. మా ఆస్పత్రికి వచ్చిన రోగిని పరీక్షించి తీవ్రతను బట్టి ఇక్కడే ప్రథమ చికిత్స చేసి హైదరాబాద్ రిఫరెన్స్ చేస్తున్నాం. గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. అందులో భాగంగానే మా ఆస్పత్రి ఆ ప్రయత్నం చేయడంలో ముందుంది. ఈ ప్రాంతంలో ఉన్న అన్ని తరగతుల వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నాం. ఈ ప్రాంత వాసిని నేను ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నా.

నాతోపాటు లివర్ పేగులు జీర్ణాకోశ సంబంధిత నిపుణులు డాక్టర్ వినోద్ ఆర్థోపెడిక్ డాక్టర్ సంతోష్ మాత, డాక్టర్ మహేష్, జనరల్ ఫిజిక్స్ సంగమేష్, డీఎంఓ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ శ్వేత ఆదర్శ హాస్పిటల్‌లో అందుబాటులో ఉంటారు. గుండె, మెదడు, కిడ్నీ, లివర్, ఊపిరితిత్తులు, థైరాయిడ్, పసిరికలు, మైగ్రేన్, ఫోటో షుగర్, అధిక రక్తపోటు, ఫిట్స్, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, నరాల సంబంధిత వ్యాధులు, ఆస్తమా, దమ్ము, తిమ్మిర్లు, క్యాబెట్టమ్మి తోపాటు అనేక రకాల వ్యాధులకు ప్రత్యేకంగా వైద్యం అందిస్తాం. ప్రజలు ఎప్పుడైనా రోగాలపడిన పడిన మా వద్దకు వస్తే సాధ్యమైనంతా వరకు నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు కృష చేస్తాం. రోగి తీవ్రతను బట్టి వైద్యం అందిస్తాం. డాక్టర్ సందర్భంగా జులై ఒకటో తారీఖున వాకర్స్ వారికి ఉచితంగా వివిధ రకాల పరీక్షలు నిర్వహిస్తాం. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి' అని డాక్టర్ శ్రీకాంత్ సూచించారు. అందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.



ప్రగతి పథంలో పెద్ద షాపూర్ పీహెచ్‌సీ



- సాధారణ ప్రసవాలతో ప్రత్యేక గుర్తింపు
- పెరిగిన ఔట్ పేషెంట్లు
- ఎన్‌క్యూఏఎస్ఎస్ సంస్థ ప్రతినిధుల ప్రశంస
- పెద్ద షాపుర్ పీ హెచ్ సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రభాకర్ చుక్కా
- సేవలు 24 గంటలు అందుబాటులోకి రావాలని ప్రజల ఆకాంక్ష

సాధారణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ దినదిన అభివృద్ధి చెందుతూ ప్రగతి పథంలో పయనిస్తున్నది. శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద షాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం. కేవలం 12 గంటలు మాత్రమే పని చేయాల్సిన ఈ పీహెచ్‌సీ అవసరాన్ని బట్టి పనిగంటలతో నిమిత్తం లేకుండా డాక్టర్లు, సిబ్బంది ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. మెడికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ప్రభాకర్ చుక్కా స్వయంగా గైనకాలజిస్ట్ కావడంతో కాన్పులకు శ్రీకారం చుట్టారు. మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో కేంద్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ సంస్థ పెద్ద షాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై ప్రత్యేక దృష్టి సారించారు. జులై 1న డాక్టర్స్ దే సందర్భంగా పెద్ద షాపూర్ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రభాకర్ చుక్కా నవతెలంగాణతో శుక్రవారం మాట్లాడారు.

నవతెలంగాణ-శంషాబాద్

పెద్ద షాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గురించి తెలపండి?

పెద్ద షాపూర్ ఆరోగ్య కేంద్రంలో నేను మే రెండవ తేదీ 2022 సంవత్సరంలో ఇక్కడకు డిప్యూటేషన్‌పై వచ్చాను. 2022 డిసెంబర్ 31 వరకు వంద మంది గర్భిణీలకు సాధారణ కాన్పులు చేశాను. జనవరి ఒకటి 2023 నుంచి జూలై వరకు 150 సాధారణ కాన్పులు జరిగాయి. అంతకుముందు ఇక్కడ కాన్పులు జరగలేదు.



ప్రతిరోజూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 110-120 మళ్లీ బయట రోగులు వస్తారు. ఇందులో 10 నుంచి 15 మంది క్రమం తప్పకుండా వచ్చే వాళ్ళు ఉన్నారు. ఇక్కడ ల్యాబ్ లాబ్ టెక్నీషియన్, ఇన్వెస్టిగేషన్, ఫార్మాటిస్టు స్టాఫ్ నర్స్‌లు నలుగురు, సిబ్బంది ఇద్దరు సూపర్వైజర్లు ఇద్దరితో పాటు కేంద్ర ప్రభుత్వ పరిధిలో నడిచే ఆయుష్ కొనసాగుతున్నది. ప్రతీరోజు 12 గంటలు మాత్రమే పీ హెచ్ సీ పనిచేయాల్సి ఉంటుంది.

పెద్ద షాపూర్ ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రతినెలా ఎన్ని ప్రసవాలు జరుగుతాయి?

పెద్ద షాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రతినెలా 70 వరకు సాధారణ ఆపరేషన్‌తో కాన్పులు చేయాలని ఆదేశాలు ఉన్నాయి. పెద్ద షాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 10 నుంచి 30 మధ్యలో ఆపరేషన్ లేకుండా సాధారణ కాన్పులు చేస్తున్నాం. శంషాబాద్ క్లస్టర్ ఆరోగ్య కేంద్రంలో 40 నుంచి 60 కాన్పులు చేస్తారు. 70 శాతం సాధారణ కాన్పులు 30 శాతం ఆపరేషన్లు చేయాలి.

ఏ రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి?

షాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి మంగళవారం గర్భిణులకు పరీక్షలు, బుధవారం వ్యాక్సినేషన్ చేయడం జరుగుతుంది. దీంతో పాటు సాధారణ దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు అవసరమైన మందులు ఇవ్వడం లేదా పరిస్థితి విషమించి ఉంటే కొండాపూర్ ఏరియా ఆస్పత్రి, ఉస్మానియా, గాంధీ ఆస్పత్రికి సిఫార్సు చేశారు.


పీహెచ్‌సీ అభివృద్ధికి చర్యలు ఏమన్నా ఉన్నాయా?



రాష్ట్ర ప్రభుత్వంతో పాటు పెద్ద షాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. సెంట్రల్ అస్సూర్స్ నేషనల్ క్వాలిటీ స్టాండర్డ్స్ ఆఫ్ సర్వీసెస్ సంస్థ ప్రతినిధులు జూన్ 12వ తేదీన పెద్ద షాపూర్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ పేషంట్లకు అందుతున్న వైద్యం, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు గురించి సంతృప్తిని వ్యక్త పరిచారు. ఇటీవల ఫైర్ సేఫ్టీ అధికారులు మాక్ డ్రిల్ నిర్వహించారు.

పెద్ద షాపుర్ పీహెచ్‌సీ 12 గంటలు మాత్రమే పనిచేయాలని నిబంధన ఉన్నది. కేంద్ర ప్రభుత్వం ఆమోదం లభిస్తే 24 గంటలు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి. ఇప్పటికే అందుకు సంబంధించిన పరిశీలన పూర్తి అయ్యింది. నాతో పాటు సిబ్బంది కలిసి అదనపు విధులు నిర్వహిస్తున్నాం. సాధారణ కాన్పుల వలన ప్రజల్లో భరోసా ఏర్పడింది. వైద్య సేవలు అందుబాటులోకి రావడంలో పెద్ద షాపూర్ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్, ఎంపీటీసీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, ఇతర ప్రజాప్రతినిధులు సహకారం అందిస్తున్నారు. ఈ ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్య సేవలు అందుబాటులోకి రావాలని ప్రజలు కోరుతున్నారు.

గుండె పోటు



ఈ గుండెపోటు గురించి మీరు ఒక రెండు నిమిషాల సమయం వెచ్చించి దీన్ని పూర్తిగా చదవండి.

1) అది రాత్రి 7.25 గం. అనుకొందాం.ఆ రోజున ఒక వ్యక్తి ఎన్నడూ లేనంతగా విపరీతంగా పనిలో శ్రమించి ఇంటికి మరలాడనుకొందాం (కాకపోతే ఒంటరిగా).

2) ఆ వ్యక్తి నిజంగానే బాగా అలసి, విసిగి వేసారి ఉన్నాడు.

3) ఉన్నట్టుండి ఆ వ్యక్తి ఛాతీలో తీవ్రమైన నొప్పి అనిపించింది... ఆ నెప్పి అతడి దవడ లోపలి నుండి చేయి వరకూ గుంజేస్తూ ఉంటుంది. ఆ వ్యక్తి వాళ్ల ఇంటి నుండి ఏదేనీ దగ్గరగా ఉండే ఆస్పత్రికి మధ్య దూరం 5 కి.మీ. అనుకొందాం.

4) దురదృష్టవశాత్తు అంతవరకూ ఆ వ్యక్తి చేరుకోగలడో లేదో తెలియదనుకొందాం.

5)ఆ వ్యక్తి సీపీఆర్ లో శిక్షణ పొందిన వాడై ఉండొచ్చును కానీ... ఆ శిక్షణనిచ్చినతను అది తనకు తానే ఎలా చేసుకోవాలో నేర్పలేదనుకొందాం.

6)ఎవరూ పక్కన లేని ఒంటరి సమయంలో వచ్చే గుండె పోటుని తట్టుకొని తేరుకుని బతికేదెలా?

చాలా మంది గుండె పోటు ఎదురైనప్పుడు సాయం చేయటానికి పక్కన ఎవరు లేక ఒంటరిగా ఉంటారు.

వారి గుండె అస్తవ్యస్తంగా కొట్టుకొంటూ ఉంటుంది.బాగా నీరసం అనిపిస్తుంది.ఇక స్పృహ కోల్పోవటానికి కేవలం పదే పది క్షణాలు మిగిలి ఉండొచ్చు.

7) అయినా సరే ఈ భాధితులు పదేపదే బాగా గట్టిగా దగ్గేయడం ద్వారా తమకు తామే సాయంచేసుకొని రక్షించుకోవచ్చు.దగ్గే ప్రతీసారి బాగా ఊపిరి తీసుకోవాలి. ఆ దగ్గు కూడా బాగా గొంతు లోపల నుండి వచ్చేలా కాస్తంత ఎక్కువ సేపు దగ్గాలి. అదీనూ ఛాతీ లోలోపల నుంచి కళ్లె బయటకు కక్కేలా/ఊసేలా దగ్గాలి...ఏదేనీ సాయం అందేవరకు... లేదా గుండె మరల మామూలుగానే పనిచేస్తుంది అని మీకు అనిపించేంత వరకూ ఎడతెరిపి లేకుండా ప్రతీ రెండు సెకన్లకొకసారి మార్చి,మార్చి ఊపిరి తీసుకొంటూ గట్టిగా దగ్గుతూ ఉండాలి.

మీరు గట్టిగా తీసుకొనే ఊపిరి ఆక్సిజన్‌ని ఊపిరి తిత్తులకు చేరవేస్తుంది.గట్టిగా దగ్గే దగ్గు కదలికల వల్ల గుండెని నొక్కినట్లై రక్తప్రసరణ కొనసాగుతుంది. బాగా నొక్కపెట్టినట్టు అనిపించే ఒత్తిడి కూడా గుండె తిరిగి యథాస్థితిలో పని చేయటానికి దోహదం చేస్తుంది.

ఇలా గుండె పోటు భాధితులు ఏదైనా ఓ ఆస్పత్రికి చేరేలోపు ఆ ప్రమాదాన్ని దూరంగా పెట్టొచ్చు.

వైద్య వ్యాపారమైతే ప్రమాదం

నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి(ఎం రవీంద్ర)

వైద్యో నారాయణో హరి.. అంటారు. అలాంటిది ఆ హరి నారాయణుడు నేడు ఎందుకిలా రచకీడ్చబడుతున్నాడు..?. నాడు ఇట్లో ఎవరికి ఏదైనా అయితే ముందుగా ఊళ్ళోకి వచ్చే ఆర్ఎంపీ.. ఉడుకు నీళ్లలో నుంచి ఒక సూది తీసి మందు నింపి ఇచ్చేవాడు. ఇంకా జబ్బు తగ్గకుంటే టౌన్‌కి వెళ్లి పెద్ద డాక్టర్ రాసిన మందులతో మహా అయితే వారం లోపు నయమయ్యేది. కానీ....కాలం మారింది. ఆహారపు అలవాట్లు, వ్యవహారాలు, వాతావరణ, భౌగోళిక పరిస్థితులు పూర్తిగా మారాయి. దాంతో బాటే జబ్బులు మారాయి.. కొత్తగా కొన్ని పుట్టుకొచ్చాయి. మరీ వైద్యం కూడా నూతన పోకడలు సంతరించుకుంది. వెంటిలేటర్, కృత్రిమ గుండె, అవయవ మార్పిడి, ఐవీఎఫ్, క్లోనింగ్ వరకు వచ్చింది.

ఇంతలా అభివృద్ధి చెందిన వైద్యానికి మరక ఎలా అంటుకుంది మరి.....?

ప్రభుత్వ ఆస్పత్రుల్లో పేషంట్, డాక్టర్‌ల నిష్పత్తి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల కంటే తక్కువగానే ఉంది. డాక్టర్ మాత్రమే కాదు ఇతర సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. వైద్య పరికరాలు, ఇతర వసతులలో కూడా చాలా వెనుకంజలో ఉన్నాం. మందులు కూడా ప్రమాణాలకు అనుకూలంగా, సరిపడా కూడా లేవు. పెట్టిన కొత్త పథకాలతో మాతా శిశు కేంద్రాలలో విపరీతమైన తాకిడి. నైట్ డ్యూటీ చేసి ఉదయం కూడా కంటిన్యూ చేస్తుంటే ఆ పని భారం, ఒత్తిడి సమయాల్లో గైనకాలజస్టులు ఒకరి ఆపరేషన్ ఇంకొకరికి చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. మరయంత్రం కూడా బ్యాటరీ డిశ్చార్జ్ అవ్వగానే ఆగిపోతుంది. మరీ వాళ్ళు మనుషులు కదా.., వారికి కాస్త విరామం అవసరమే కదా..

గ్రామీణ వైద్యం బలోపేతం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో(పీహెచ్‌సీ) వివిధ రకాల జాతీయ, రాష్ట్ర కార్యక్రమాలు చేపడతారు. కానీ వీటన్నిటినీ చూడడానికి చాలా పీహెచ్‌సీలలో ఒకే ఒక డాక్టర్ ఉంటారు. పీహెచ్‌సీలో పేషెంట్స్‌ను చూడాలి, క్షేత్రస్థాయిలో పని చేయాలి, క్షేత్రస్థాయిలో పనుల పర్యవేక్షణ చేయాలి, సాయంత్రానికల్లా అన్నిటినీ కంప్యూటర్‌లో ఎక్కించాలి, మధ్య మధ్యలో పై ఆఫీసర్లు వీడియో కాన్ఫరెన్స్ అంటే అటెండ్ అవ్వాలి. ఇంకా.. చోటామోటా నాయకులకి, వీఐపీలకు విలువ ఇవ్వకుంటే వేధింపులు తప్పవు.

ఇంత చేసినా వీళ్ళంటే ఎంత చిన్నచూపు అంటే.. మండల స్థాయి అధికారులులో గెజిటెడ్ ఆఫీసర్స్ అయి ఉండి కూడా, విద్యాధికులు అయ్యుండి కూడా, వేతనంలో అందరికంటే పై స్థాయిలో ఉండి కూడా, ఇతర శాఖ అధికారులకు జవాబుదారీగా ఉండాలి (భయపడాలి). పైఅధికారులు కూడా వారికే వత్తాసు పలుకుతారు. అదేమంటే తప్పదు కదా ఈ డిపార్ట్మెంట్‌లో ఉంటారు. ఇక, ప్రైవేటు ఆస్పత్రుల విషయానికొద్దాం ఆర్థికంగా ఉన్న వారే కాకుండా అప్పో సప్పో చేసి తమ వారిని బతికించుకోవాలి అని కొందరు పేద, మధ్య తరగతి వారు కూడా ఈ ప్రయివేట్ ఆస్పత్రులకు వస్తుంటారు. కొంతమంది ప్రభుత్వాస్పత్రులపై ఏ మాత్రం నమ్మకం లేక కూడా ఇక్కడికి వస్తుంటారు.

10 నుంచి 15 సంవత్సరాలు కేవలం తన చదువు కోసం వెచ్చించిన ఏ వ్యక్తి కూడా ఒక మనిషిని చంపాలనుకోడు. చావుని ఆపడం అనేది పూర్తిగా డాక్టర్ చేతిలో లేదు. తమ నిర్లక్ష్యం వల్ల ఒక పేషెంట్ చనిపోతే తమ హాస్పిటల్‌కి చెడ్డపేరు వచ్చి అది మూత పడేవరకు వస్తుందనే ఆలోచన ప్రతి డాక్టర్‌కు ఉంటుంది. కానీ కొన్నిచోట్ల లోపాలు కూడా ఉన్నాయి. ఏదిఏమైనా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో డాక్టర్లు ఎప్పుడూ ముందే ఉంటారు. వారందరికీ డాక్టర్ డే శుభాకాంక్షలు.

'వెల్జాల్ గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలి'

నవతెలంగాణ-తలకొండపల్లి

వెల్జాల్ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ముజిబుర్ రెహమాన్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసమూర్తి, నరేందర్ గౌడ్, విష్ణువర్ధన్, బుచ్చయ్య, వెంకటరెడ్డి, అశోక్ గుప్తా, విజయ్ గుప్తా, శ్రీరామ్, పెంటయ్య గౌడ్, బోయ నర్సింహా, దస్తగిరి, గోవర్ధన్ గౌడ్, రాజు, యాదగిరి, శేఖర్, మోహన్, నాయకులు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.



పల్లె, బస్తీ దవాఖానాలతో పేదలకు వైద్య సేవలు



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ప్రజా వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన పల్లె, బస్తీ దవాఖానాలతో పేదలకు మెరుగైన సేవలు అందుతున్నాయి. గతంలో పల్లెల్లో ప్రభుత్వ వైద్య సేవలు అందుబాటులో లేకపోవడంతో చి న్న జబ్బు, జ్వరం, దగ్గు , జలుబు వచ్చి ప్రయి వేటు ఆస్పత్రుల్లో వేల డబ్బులు ఖర్చుచే యాల్సిన పరిస్థితి ఉండేది. ప్రస్తుతం జిల్లాలో 81 బస్తీ దవాఖానాలు మంజూరు కాగా... ప్రస్తుతం 60 బస్తీ దవాఖానాలు అందుబాటు లోకి వచ్చాయి. గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు జిల్లాలో 158 పల్లె దవాఖానాలు మంజూరు కాగా 82 పల్లె దవాఖానాలు ప్రారంభించుకొని సేవలు అందిస్తున్నాం.



అంధత్వం రూపు మాపేందుకే కంటి వెలుగు ప్రాజెక్టు



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో అంధత్వం రూపు మాపేందుకే ప్రభుత్వం కంటి వెలుగు ప్రాజెక్టు ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. మొదటి విజయవంతం కావడంతో ఇటీవలె రెండో విడుత కార్యక్రమాన్ని చేపట్టింది. కంటి వెలుగు ప్రాజెక్టు తొలిదశలో రంగారెడ్డి జిల్లా అవార్డ్ సాధించింది. రెండవ విడతలో భాగంగా జిల్లాలో 80 టీమ్‌లు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 7లక్షల 54 వేల 756 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. లక్ష 85 వేల మందికి ఉచితంగా అద్దాలు పంపిణీ చేశారు. అవసరమైన వారిని ఆపరేషన్ల కోసం రిఫర్ చేశారు. ప్రతీ గ్రామంలో కంటి వెలుగు శిబిరాలు నిర్వహించి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు చేస్తున్నారు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

- డాక్టర్ అనూషరెడ్డి



నవతెలంగాణ-రంగారెడ్డి డెస్క్

ఆరోగ్యం పట్ల అందరూ శ్రద్ధ తీసుకోవాలని విజయలక్ష్మి ఆస్పత్రి వైద్యురాలు అనూషరెడ్డి తెలిపారు. ఇబ్రహీంపట్నంలోని మంచాల రోడ్డులో చాలా లేడీస్ స్పెషల్ విజయలక్ష్మి ఆస్పత్రి వైద్యురాలు అనూషరెడ్డి డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు.. మహిళలు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా తమ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.









మహమ్మారులను ఎదుర్కొనేందుకు సిద్ధం

కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటు శుభపరిణామం

వైద్యవిద్యలో నాణ్యత అవసరం

నవతెలంగాణతో డాక్టర్ బుర్రి రంగారెడ్డి



నేడు డాక్టర్స్ డే. ఆరోగ్య సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషించే డాక్టర్లకు శుభాకాంక్షలు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థ పరిస్థితిపై ఇన్ఫెక్షన్ కంట్రోల్ అకాడమీ ఆఫ్ ఇండియా సంస్థ అధ్యక్షులు, హైదరాబాద్ కేంద్రీయ విద్యాలయం ఆచార్యులు, పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా అనుబంధ ఆచార్యులు డాక్టర్ రంగారెడ్డి బుర్రితో నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూ....

నవతెలంగాణ.... రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థ పరిస్థితి ఎలా ఉంది?

డాక్టర్ రంగారెడ్డి... ప్రజారోగ్య వ్యవస్థను కోవిడ్-19 ముందు, తర్వాతగా పరిశీలించాలి. కరోనా మహమ్మారిని చవిచూసిన తర్వాత ప్రజలు, పాలకులు, విధాన రూపకర్తలకు ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతం చేయాల్సిన ప్రాధాన్యత అర్థమైంది. ఆ మేరకు మౌలిక సదుపాయాలు, ఐసీయూ బెడ్లు, ఆక్సిజన్ ఉత్పత్తి సామర్థ్యం, జీనోమ్ సీక్వెన్స్, జీనోమ్ సర్వైలెన్స్ గణనీయంగా పెరిగాయి. అంతకు ముందు అంతంత మాత్రంగా ఉండేవి. డాక్టర్లు, నర్సుల కొరత తీవ్రంగా ఉండేది.

నవతెలంగాణ...రాబోయే కాలంలో మహమ్మారులు వస్తే ఎదుర్కొనేందుకు ఇవి సరిపోతాయా?

డాక్టర్‌రంగారెడ్డి.... ఇంకా సామర్థ్యం పెంచుకోవాలి. నిధులు ఎక్కువగా కేటాయించాలి. డాక్టర్లు, నర్సులతో సహా ఆరోగ్యసంరక్షణ సిబ్బందికి నైపుణ్య శిక్షణ తక్షణావసరం. కొత్త మెడికల్ కాలేజీల రాకతో ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన డాక్టర్ల సంఖ్యకు చేరువలో ఉన్నాం. అయితే వైద్యవిద్యలో నాణ్యత పెంచే చర్యలు చేపట్టాలి.

నవతెలంగాణ.... ఇటీవల నిర్వహించిన జీ-20 సమావేశంతో ఎలాంటి ఫలితాన్ని ఆశించవచ్చు?

డాక్టర్ రంగారెడ్డి... ఆ సమావేశంలో భవిష్యత్తులో వచ్చే మహమ్మారులు రాకుండా నివారించడం, ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండడం, వ్యూహాత్మకంగా ఎలా స్పందించాలి? అనే అంశంపై మంచి చర్చ జరిగింది. అక్కడ తీసుకున్న నిర్ణయాలను ప్రపంచ దేశాలు అమలు చేస్తే మహమ్మారులను ఎదుర్కోగలుగుతాం.

నవతెలంగాణ ...రాష్ట్రంలో ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలేంటి? వాటిని ఏ విధంగా పరిష్కరించుకోవాలి?

డాక్టర్ రంగారెడ్డి ... జీవనశైలి, ఆహారపు అలవాట్లతో వచ్చిన మార్పులతో ఇటీవల నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ (అసాంక్రమిత వ్యాధులు) పెరిగాయి. చిన్న వయస్సు వారిలో గుండెపోటు, మధుమేహం రావడ చూస్తున్నాం. ఆహారంపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలి. వ్యాయమం చేసుకునేందుకు క్రీడామైదానాలను అభివృద్ధి చేయాలి.

నవతెలంగాణ : సీజనల్ వ్యాధులు తగ్గించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి?

డాక్టర్ రంగారెడ్డి : సీజనల్ వ్యాదులు రాకుండా వర్షకాలానికి ముందుగానే కార్యాచరణ చేపట్టి నిదులు కేటాయించి నివారణ చర్యలు తీసుకోవాలి. పారిశుధ్యంపై మరింత శ్రద్ధ వహించాలి. యాంటీ బయాటిక్స్ విచ్చలవిడిగా వాడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అర్హత లేని వారు చిన్న, చిన్న రోగాలకు అవగాహన లేమితో విపరీతంగా యాంటీబయాటిక్స్ రాస్తున్నారు. రాబోయే కాలంలో ఇవి పన చేయకుండా నిర్వీర్యమయ్యే ప్రమాదముంది. పరిశుభ్రంగా ఉండడం అలవాటుగా మార్చుకోవాలి.

ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు

ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్ హారిక అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో ఆమె మాట్లాడారు. డాక్టర్లకు, ప్రజలకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.



నవతెలంగాణ-పరిగి

కార్పొరేట్ హాస్పిటలకు దీటుగా అత్యాధునిక సౌకర్యాలతో ప్రభుత్వాస్పత్రిలో నాణ్యమైన వైద్యం లభిస్తుందని తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలంలో ఎక్కువ సీజన్ వ్యాధులు ప్రభలు తాయని అందు కోసం ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ సీజన్ లో ఎక్కువగా వైరల్ ఫీవర్ వంటివి వస్తాయి కాబట్టి ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఎప్పటికప్పుడు చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. పరిగి ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. షుగర్, బీపీ, ఆస్తమా, టీబీ వంటి వ్యాధులకు చికిత్స అందజేస్తున్నామని తెలిపారు. త్వరలోనే రక్తహీనత కలవారికి రక్తం ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఎప్పటికప్పుడు డాక్టర్లు అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని అన్నారు. పరిగి ప్రభుత్వ ఆస్పత్రిలో ఓపి భారీగా పెరిగిందని సూచించారు. పిల్లలు కానీ వారికి కూడా చికిత్స అందిస్తున్నామని అన్నారు. ప్రతి మంగళ, బుధవారాల్లో గర్భిణీలకు చికిత్స అందిస్తున్నామని అన్నారు. గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్స్ కూడా అందిస్తున్నామని తెలిపారు. ఆస్పత్రిలో డెలివరీ చేయించుకున్న మహిళలకు కేసిఆర్ కిట్టు అందిస్తున్నామని అన్నారు. ఆడపిల్ల పుడితే రూ.13వేలు, మగ బిడ్డ జన్మిస్తే రూ.12వేలు అందిస్తున్నామని అన్నారు. 104 వాహనం ద్వారా గర్భిణులను ఆస్పత్రికి తీసుకువచ్చి డెలివరీ అయిన తర్వాత అదే వాహనంలో ఇంటి వరకు దింపుతున్నామని అన్నారు. ప్రత్యేకంగా డయాలసిస్ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.





అందుబాటులో డయాలసిస్ సెంటర్లు



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిది

జిల్లాలో కిడ్ని వ్యాధిగ్రస్తులకు వైద్య సేవాలు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం జిల్లా మూడు డయాలసిస్ సెంటర్లను అందుబాటులోకి తెచ్చింది. జిల్లాలో మహేశ్వరం, షాద్‌నగర్, చేవెళ్ల ఆస్పత్రులలో డయాలసిస్ సెంటర్లు ప్రారంభించింది. దీంతో కిడ్ని వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. పేద కుటుంబాలు వైద్య ఖర్చులు తగ్గాయి. బాధితులు ప్రభుత్వ డయాలసిస్ సెంటర్లలో మెరుగైన సేవలు అందుతున్నాయి.

ఆడవారిలో గుండె జబ్బులు



- తీసుకోవాల్సిన జాగ్రత్తలు

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

హార్ట్ అటాక్ ముప్పు ఎక్కువ మగవారికే ఉంటుందన్న మాట నిజమే కానీ ఈ ముప్పు మహిళలకు కూడా తక్కువేమీ లేదు. ఏటా ఎక్కువ శాతం మహిళలు గుండె జబ్బుల వల్లే అకస్మాత్తుగా చనిపోతున్నారు. బాల్యంలో పోషకాహారం తీసుకోక పోవటం, చిన్న వయస్సులోనే అనారోగ్యకరమైన అలవాట్లు, ఉంటే పెద్దయిన తరువాత గుండెకు ముప్పు తప్పదంటున్నారు. సెంటర్ ఫర్ డిసీస్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ వైద్యులు.

65 ఏళ్ల కన్నా తక్కువ వయస్సు గల మహిళల్లో దాదాపు 30 శాతం కన్నా ఎక్కువ మంది గుండె జబ్బుల బారిన పడుతున్నారు. ఇది పట్టణ ప్రాంతాల్లోనూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ కనిపిస్తుంది. పశ్చిమ దేశాల్లో కన్నా మనదేశంలోనే గుండె జబ్బులు 10 నుంచి 15 శాతం ఎక్కువ. ఇది ఆందోళన కలి గించే విషయమే. అంతేకాదు పునరుత్పత్తి వయ స్సులోనున్న మహిళలకు గుండె జబ్బుల ముప్పు ఉం ది. ఇవన్నీ ఇలావుండగా భవిష్యత్తు మరింత భయం కరంగా ఉండనుందని అంటున్నారు. విశ్లేషకులు 10 నుంచి 12 శాతం మంది పట్టణ ప్రజలు 4 శాతం మంది గ్రామీణ ప్రజలు గుండె జబ్బుకు గురి కానున్నారు. గుండె జబ్బుల విషయంలో అమెరికా జా తీయ స గటు కన్నా మన సంఖ్య రెట్టింపు దీని ప్రకా రం లెక్క చూస్తే గుండె జబ్బులు మహిళల పాలిట యమపాశాలవుతున్నాయి. క్యాన్సర్, ట్యూబర్ క్యూ లోసిస్, ఎయిడ్స్, మలేరియా వల్ల చనిపోయే మహిళలతో పోలిస్తే డయాబెటిస్ వున్న మహిళలే ఎక్కువ గుండె జబ్బుల బారిన పడుతున్నారు. పొగతాగే వారికి, హెచ్ స్థాయిలో కొలెస్ట్రాల్ వున్న వారికి, పోషకాహారం తీసుకోని వారికి హెచ్ స్థాయిలో రక్తపోటు, స్థూలకాయం, డయాబెటిస్ వున్న వారికి ఎక్కువ శాతం గుండె జబ్బులు వచ్చే అవకాశాలు అన్నాయి. హార్మోన్ మార్పిడి చేయించు కొన్న వారు గర్భనిరోధక మందులు వాడే మహిళలు గుండె జబ్బుల ముప్పులో ముందుంటారు. కుటుంబ చరిత్రలో అంతకు ముందు దగ్గరి వారికి గుండె జబ్బులు వచ్చివుంటే రిస్క్‌లో వున్నట్లే. కొన్ని అధ్యయనాల ప్రకారం 55 ఏళ్ల వయసు లోపలే రక్త సంబంధీకులకు గుండె జబ్బులు వచ్చిన వారికి అలాంటి కుటుంబ చరిత్ర లేని వారి కన్నా 5, 10 రెట్లు ఎక్కువ రిస్క్ వుంటుంది. డయాబెటిస్ వుంటే ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా షుగర్ లెవల్స్ పరిశీలించుకుంటూ ఉండాలి.

గుండె జబ్బులను అరికట్టే సులువైన మార్గాలు

ముందు జాగ్రత్త వల్ల యువతుల గుండె జబ్బుల నుంచి రక్షించు కోవచ్చంటున్నారు వైద్యులు. చేపలు, పీచు పదార్థాలను ఎక్కువగా ఆహారంగా తీసుకుంటే గుండె జబ్బుల బారిన పడకుండా తప్పుకోవచ్చు. ఒత్తిడి లేని జీవనశైలి, పోషకాహారం, ఎక్కువ ప్రోటీన్లు ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల గుండెకు మంచిది. జంక్‌ఫుడ్ తినే అలవాటు ఉంటే తగ్గించుకోవాలి. శారీక వ్యాయామం చేయటం చాలా అవసరం. కార్బోహైడ్రేట్లు ఉండే ఆహారం ఎక్కువగా తీసుకుంటే గుండె జబ్బుల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. తెల్లబ్రెడ్డు, ఫ్రెంచ్‌ఫ్రైస్ వంటి ఆహర పదార్థాల్లో ఎక్కువ కార్బోహైడ్రేట్లు ఉంటాయి. కాల్‌ఫ్లేక్స్, షుగర్, ఫ్రెంచ్ ఫ్రైజ్‌లో గ్లైస్‌మిక్ ఉంటుంది. ఎవరైతే అధిక మోతాదుల్లో గ్లైజమిక్ తీసుకుంటారో వారి భుజపు సిరల్లో వాపు వస్తుంటుంది. గుండెకు కూడా దానివల్ల ప్రమాదం రావచ్చు. పొగతాగే అలవాటు ఉంటే వెంటనే మానుకోవాలి. గుండె జబ్బులకు మొదటి కారణం ధూమపానం. అమెరికా హార్ట్ అసోసియేషన్ వారు ధూమపానాన్ని అత్యంత ప్రమాదకరంగా పేర్కొన్నారు. మొత్తం మీద ధూమపానం చేసేవారు 70 శాతం గుండె, రక్తనాళాల జబ్బులకు గురయ్యే అవకాశం ఉంటుంది. రోజుకు 20 అంతకన్నా ఎక్కువ తాగేవారికి ముప్పు మరింతగా పొంచి ఉంటుంది. తప్పనిసరిగా వ్యాయామం చేయాలి. రోజుకు కనీసం 20 నుంచి 30 నిమిషాల వ్యాయామం. క్రమం తప్పకుండా చేయాలి. దాని వల్ల 60 నుంచి 70 శాతం వరకు గుండె పల్స్‌రేట్ సాధారణంగా ఉం టుంది. వేగంగా నడవటం మంచిది. జాగింగ్ చేయటం, పరిగెత్తడం లాంటివి గుండెకు మంచిది. ఉద్యోగంలో ఒత్తిడి, మానవ సంబంధాల్లో ఒత్తిడి, సా మాజికంగా ఒంటరి తనం వల్ల అధిక రక్తపోటు కలు గుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. ఎప్ప టికప్పుడు ఒత్తిడిని తగ్గించుకునేందుకు ప్రయత్నం చేయాలి. ఒత్తిడి తగ్గించుకునేందుకు బలంగా లోనికి శ్వాస తీసుకుని నాలుగు ఐదు సెకండ్లపాటు లోపల శ్వాస నిలిపి ఉంచి నెమ్మదిగా శ్వాస వదలాలి. ఎప్పు డు ఒత్తిడిగా అనిపించినా ఈ శ్వాస పద్ధతిని పాటిస్తే విశ్రాంతిగా అనిపిస్తుంది. నీవయస్సు, కుటుంబ చరిత్ర, జీవనశైలిని బట్టి క్రమం తప్పకుండా వైద్యులతో పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. మీ డాక్టర్‌ను కొలెస్ట్రాల్ స్థాయి పరీక్ష చేసి చూడమని అడగాలి. గుండె జబ్బులకు మూలకారణాల్లో ఒకటి రక్తపోటు కాబట్టి ఎప్పటికప్పుడు రక్తపోటు కూడా పరీక్షించుకుంటూ ఉండాలి.

ఉమ్మనీరుతో అపాయం

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 13 మిలియన్ల మంది శిశువులు నెలల నిండక ముందే జన్మిస్తున్నారు. వారిలో 11 మిలియన్ల మంది శిశువులు కేవలం ఆఫ్రికా, ఆసియా ఖండాల్లోనే జన్మిస్తున్నారు. 2005లో ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం గర్భధారణలో 37 వారాల కంటే ముందుగుగా జన్మిస్తున్న శిశువులు పది శాతం ఉన్నారు. ప్రతి సంవత్సరం సుమారు నాలుగు మిలియన్ల మంది శిశువులు పుట్టగానే వివిధ కారణాలతో చనిపోతున్నారు. వారిలో 28 శాతం మంది శిశువులు గర్భధారణలో 37 వారాల కంటే ముందుగా జన్మిస్తున్నారు. నెలలు నిండక ముందే శిశువులు జన్మించడానికి ప్రధాన కారణం ఉమ్మనీరు కారటం లేదా లీకవడం.

ఉమ్మనీరు కారటం లేదా లీకవడం గర్భిణీ స్త్రీలలో అతిసాధారణ సమస్య. అయితే వీలైనంత త్వరగా చికిత్స అందించాలి. అందించకపోతే బిడ్డ, తల్లికి తీవ్ర ప్రమాదం వాటిల్లే అవకాశముంది. గర్భస్థ మావి లేక పోషణావయవం, బొడ్డు తాడు, ఉమ్మనీరు గర్భంలోని శిశువుకు జీవనాధారం. ఉమ్మనీరు శిశువుని కాపాడుతూ కండరాలు, ఊపిరితిత్తులు, జీర్ణక్రియ తదితర అంగాలు ఏర్పడటానికి సహకరిస్తుంది. గర్భం ధరించిన 12 రోజుల్లో ఉమ్మనీరు సంచి నిర్మాణం జరిగి తద్వారా ఉమ్మనీరు విడుదల అవుతుంది. ఉమ్మనీరు గర్భస్థ శిశువుకు కదలికలకు, శ్వాస తీసుకోవడానికి దోహదపడుతుంది. 32 నుంచి 33 వారాలు వచ్చే సరికి ఉమ్మనీరు క్రమంగా పెరుగుతూ ఉంటుంది. సాధారణ ఉమ్మనీరు పరిమితి 800 మిల్లీలీటర్ల నుంచి 1000 మిల్లీ లీటర్లు. గర్భం దాల్చిన రెండు వారాల్లోపు ఉమ్మనీరు, సంచి క్రమంగా నీటితో నిండి ఉంటుంది. పది వారాల తర్వాత ఈ ద్రావణంలో ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, లిపిడ్స్, ఫాస్పలిపిడ్స్, యూరియా, ఎలక్ట్రోలైట్లు కలయికతో పిండం వృద్ధి చెందడం మొదలవుతుంది. 8 నుంచి 11 వారాల పిండం ఉమ్మనీరు మింగటం, మూత్ర విసర్జన చేయడం జరుగుతుంది. 34 వారాలు వచ్చేసరికి ఉమ్మనీరు శాతం పెరిగి సుమారు 800 మిల్లీ లీటర్లకు చేరుకుంటుంది. 40 వారాలు వచ్చేసరికి ఇది 600 మిల్లీ లీటర్లకు పడిపోతుంది. సాధారణంగా 40 వారాలు పూర్తి అయిన తర్వాత శిశువు జన్మిస్తుంది.

గర్భంలో సమస్యలు

ఆరోగ్య సమస్యలు గర్భధారణ సమయంలో కీలకమైనవి. కొందరు స్త్రీలలో గర్భం దాల్చక మునుపే ఆరోగ్య సమస్యలుంటాయి. మరి కొందరిలో గర్భందాల్చిన తర్వాత మొదలవుతాయి. వీటిలో ఉమ్మనీరు కారటం లేదా లీకవడం ఒక ప్రధాన సమస్య. ఉమ్మసంచి అపరాయువు పగిలిపోపవడం వల్ల శిశువు తలకి ఎదురుగా నీరు విడుదల అవుతుంది. ఇది నెలలు నిండిన తర్వాత జరిగే దానిని 'ప్యాన్‌టెనియస్ రప్చర్ ఆఫ్ మెంబ్రేన్' అంటారు. నెలలు నిండక ముందు అంటే 37 నుంచి 38 నెలల కంటే ముందు జరిగితే 'ప్రీమెచ్యూర్ రప్చర్ ఆఫ్ మెంబ్రేన్' అంటారు.

జాగ్రత్తలు ఇలా..

కొన్ని సందర్భాలలో యూరిన్ లీకేజిని కూడా గర్భిణులు ఉమ్మనీరు లీకేజిగా భావించి ఆపోహపడతారు. దాదాపుగా 60 శాతం ఇలాంటి ఫిర్యాదులే ఉంటాయి. ఉమ్మనీరు లేకేజిని గుర్తించడానికి సరైన పద్ధతి లేని కారణంగా వెంటనే డాక్టర్ సంప్రదించడం ఉత్తమం. మందులు చికిత్స పూర్తిగా కారణాలను బట్టి ఉంటుంది. ఉమ్మనీరు పరీక్ష ఫలితం ఆధారంగా చికిత్స ఉంటుంది. ఈ పరీక్షను వైద్యులు చేస్తారు. సాధారణ స్థాయికంటే ఉమ్మనీరు తక్కువున్నప్పుడు ఎక్కువ నీళ్ల తీసుకోవాలి.

నార్సింగి ఔటర్ టోల్ గేట్

- వాటర్ ప్లాంట్ ప్రారంభం
- నేడు మంత్రులు హాజరు
- బీఆర్ఎస్ అధ్యక్షులు నర్సింహా

నవతెలంగాణ-గండిపేట్

నారింగి ఔటర్ రింగ్ రోడ్డు టోల్ గేట్, కోకాపేట్‌లోని వాటర్ ప్లాంట్స్‌ను శనివారం మంత్రులు ప్రారంభిస్తారని గండిపేట్ బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... నార్సింగి ఔటర్ రింగ్ రోడ్డును ఎక్కేందుకు, దిగేందుకు నూతన టోల్ గేట్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కోకాపేట్‌లోని ఎస్టీపీ వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, సబితాఇంద్రారెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి ఎల్. రమణ హాజరవుతారని తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్లు, డిప్యూటీ మేయర్, వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, డైరెక్టర్లు, కో-ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరు కావాలని వారు కోరారు.



ప్రజా అభివృద్ధే మా లక్ష్యం

- కౌన్సిలర్ లక్ష్మీప్రవళిక కిరణ్‌కుమార్



నవతెలంగాణ-గండిపేట్

ప్రజా అభివృద్ధే తమ లక్ష్యమని కౌన్సిలర్ కొల్లూర్ లక్ష్మీప్రవళిక అన్నారు. శుక్రవారం నార్సింగి మున్సిపాలిటీలోని 9వ వార్డులోని హైట్స్ కాలనీలో అండర్ డ్రయినేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పని సరిగా అమలు చేస్తున్నట్టు తెలిపారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీ ట వేస్తున్నట్టు తెలిపారు. నిత్యం ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్టు వివరించారు. పార్టీలకతీతంగా తమ వార్డును ఆదర్శంగా చేస్తామ న్నారు. ఇప్పటికే కోట్ల రూపాయాలను ఖర్చు చేశామన్నారు. పార్కులు, డ్రయినేజీ, సీసీరోడ్లు, క్రీడ ప్రాంగణం, క్రీడా మైదానాలను ఏర్పాటు చేశామన్నారు. పెండింగ్ పనులను దశల వారిగా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కైరంకొండ వినోద్‌కుమార్, రాము, దీపక్, ఆప్రోజ్, తూకారాం, అర్జున్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రవాణా సౌకర్యం లేని గ్రామాలను ఇర్విన్ మండలంలో కలపాద్దు

- సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యుడు నరసింహ గౌడ్



నవతెలంగాణ-మాడ్గుల

పాలనా సౌలభ్యం కోసం కొత్త మండలాలు ఏర్పాటు చేయడం శుభ పరిణామమే, అయినప్పటికీ ఆయా గ్రామాల నుంచి మండల కేంద్రానికి సరైన రవాణా సౌకర్యాలు లేకుండా ఆయా గ్రామాలను ఇర్విన్ నూతన మండలంలో ఎలా కలుపుతారని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పి.నరసింహ ప్రశ్నించారు. శుక్రవారం బ్రాహ్మణపల్లిలో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అందుగుల, అంతంపేట, ఆసిరెడ్డిపల్లి, సుద్దపల్లి ఆర్క పల్లి, అన్నేబోయినపల్లి, పలు తండాలు సరైన రవాణా సౌకర్యం లేదని అందుగుల వాగు పై బ్రిడ్జి నిర్మించే వరకు మాడుగుల మండలంలోని కొనసాగించాలని కో రారు. అదేవిధంగా అన్న బోయినపల్లి, శుద్ధపల్లి వాగులపై వంతెన కట్టిన తర్వాతనే ఆయా గ్రామాలను ఇర్విన్ నూతన మండలంలో కలపాలన్నారు. అదేవిధం గా బ్రాహ్మణపల్లి నుంచి ఇర్వేన్ వెళ్లే దారిలో మరో మూడు వాగులు ఉన్నాయని వర్ష కాలం రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఉంటుందన్నారు. ఈ గ్రామాలకు ఇర్విన్ వెళ్లడానికి సరైన రవాణా సౌకర్యం కల్పించిన తర్వాతే కలపాలని డిమాండ్ చేశారు.

ప్రాణదాత

మనకు ప్రాణం పోసేది
బ్రహ్మ జన్మనిచ్చేది అమ్మ
పునర్జన్మనిచ్చేది వైద్యుడు
కనిపెంచిన తల్లిదండ్రులు
విద్యాబుద్ధులు నేర్పిన గురువులు
ఆ తరువాత దేవుడిగా భావించే వైద్యుడినే
రోగం, రొష్టి తన, మన
అర్ధరాత్రి, అపరాత్రి అని తేడా లేకుండా
సేవలందించే దేవుడు వైద్యుడు
ఒక్కోసారి సొంతవాళ్లే మన జబ్బును
చూసి చీదరించుకున్న
తన ప్రాణానికి హాని అని తెలిసి
గాలిలో కలిసే మన ఆయువును
నిలిపే మహానుభావుడు
ప్రతీ వృత్తికి ఒక సమయం ఉంటుంది
కానీ కొన్నింటికి ఎలాంటి నియమం ఉండదు
అలాంటి వాళ్లల్లో ముందు వరుసలో నిలిచేది వైద్యుడే
మనుషులకే కాదు మొక్కలకు,
జంతువులకు సేవలు అందించే దేవుడు వైద్యుడు
మనకి వైద్యం చేసి ప్రాణం నిలుపుతారు
రోగమే తగ్గదు అనుకుంటే అత్మీయులా అండగా ఉంటారు
వైద్య వృత్తిలో ఉంది ఒక అమృతనం
వైద్య వృత్తిలో ఉంది మానవత్వం
వైద్య వృత్తి ఒక గొప్పతనం
వైద్య వృత్తి ఒక దైవత్వం
వైద్య నారాయణో హరి..

- ఆకునమోని రచన

నవతెలంగాణ 18
వికారాబాద్
శనివారం 01 జూలై 2023



కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-ధారూర్

మండలంలోని గురుదోట్ల, పిసిఎం తండా, గ్రామాల నుండి మాజీ మంత్రి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో మండల అధ్యక్షులు కొత్తపల్లి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ నాయకులు, వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు చేరారు. మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ నాయకత్వంలో 100 మంది గురుదోట్ల, పిసిఎం తండా, గ్రామాల వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ముఖ్యనాయకులు మాజీ జడ్పీటీసీ పట్లోళ్ల రాములు, మాజీ ఎంపీటీసీలు మాన్ సింగ్, చంద్రయ్య, రమేష్ కృష్ణ. మల్లారెడ్డి, కొండయ్య, వెంకటయ్య, సిద్దయ్య, అనిల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ములుగు నియోజకవర్గ తెలంగాణ జన గర్జన బహిరంగ సభ ఇన్‌చార్జిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీరారెడ్డి



నవతెలంగాణ-ధరూర్

మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీరారెడ్డిని జులై 2న ఖమ్మంలో తలపెట్టుతున్న ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ పాల్గొనే తెలంగాణ జనగర్జన బహిరంగ సభకు జన సమీకరణ సమన్వయం చేయడానికి ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించడం పట్ల మండల కార్యకర్తలు పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

జిల్లా సమగ్ర శిక్ష కాంట్రాక్టు పోస్టుల భర్తీ

- జిల్లా విద్యాధికారిని జి రేణుకా దేవి



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

జిల్లాలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు పోస్టుల భర్తీకి 2019 నవంబర్‌లో వెలువడిన నోటిఫికేషన్ ఆధారంగా చూపిన ఖాళీలకు ఆన్‌లైన్ ద్వారా పరీక్ష రాసి అర్హత పొందిన అభ్యర్థులను నియమించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా విద్యాశాఖ అధికారిని రేణుక దేవి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత సాధించిన అభ్యర్థుల మెరిట్ లిస్టును జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలోని నోటీసు బోర్డుపై అలాగే జిల్లాలోని మండల విద్య వనరుల కేంద్రంలోని నోటీసు బోర్డులపై ప్రదర్శించడం జరిగిందని ఆమె తెలిపారు. పరీక్ష రాసిన అభ్యర్థులు తమ మార్కులను చూసుకోని అర్హత సాధించిన అభ్యర్థులను రోస్టర్, మెరిట్ ఆధారంగా కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేస్తామని తెలిపారు.

బీటీ పత్తి విత్తనాలను గరిష్ట ధర కన్నా ఎక్కువ ధరకు అమ్మొద్దు

- జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

బీటీ ప్రత్తి విత్తనాలను భారత ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట ధర కంటే ఎక్కువ ధరకు అధీకత డీలర్ అమ్మరాదని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. విత్తనాల విక్రయాలలో రైతులకు నకిలీ, లూజ్, గుర్తింపు పొందని ప్రత్తి విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదని, విత్తనాల కృత్రిమ కొరత సృష్టించరాదని, క్రయా విక్రయాలను ఎప్పటికప్పు డు దస్త్రాలలో నమోదు చేయడం తోపాటు, స్టాక్ బోర్డుపై నమోదు చేయా లని అయన తెలిపారు. పై సూచనలను ఎవరైనా అతిక్రమిస్తే వారి లైసెన్సు రద్దు చేయడంతో పాటు, చట్టపరమైన చర్యలు (EC Act 1955) ప్రకారం తీసుకోవడం జరుగుతుందన్నారు. భారత ప్రభుత్వం నిర్దేశించిన ప్రత్తి విత్తనా ల గరిష్ట ధర 1.రూ.BG-1- 635/- 2. B G -II- 853/- ప్రకారం రైతులు గమనించాలన్నారు. విత్తనాలను కొన్న తర్వాత రైతు తప్పనిసరిగా రసీదు తీసుకోని, జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. ఎవరైనా డీలర్ ప్రత్తి విత్తనాలను అధిక ధరకు అమ్మినట్లు గుర్తించినచో నేరుగా దగ్గరలో ఉన్న మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలన్నారు. అయన తెలిపారు

ప్రశాంత వాతావరణంలో గ్రూప్ 4పరీక్షలు నిర్వహించాలి



- అధికారులు సహకరించాలి
- వికారాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ మురళీధర్

నవతెలంగాణ-తాండూరు

ప్రశాంత వాతావరణంలో గ్రూప్ ఫోర్త్ పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు సహకరించాలని వికారాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ మురళీధర్ అన్నారు. శుక్రవారం తాండపట్నం కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయంలో పోలీసు అధికారులతో, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అయన మాట్లాడుతూ..నేడు జరగబోయే గ్రూప్ 4 పరీక్షలకు పోలీస్ సిబ్బంది పాటించాల్సిన నియమనిబంధనలు గురించి వివరించారు. తాండూర్ పట్టణ కేంద్రంలో మొత్తం 19 సెంటర్స్‌కీ అడిషనల్ ఎస్పీ, డి.ఎస్.పి, ముగ్గురు సిఐల, 10 ఎస్సైలు, 50 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేందుకు అధికారులు పూర్తిస్థా యిలో కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తాండూరు పట్టణ సిఐ రాజేందర్ రెడ్డి, రూరల్ సీఐ రాంబాబు, వివిధ మండలాల ఎస్సైలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారం లక్ష్యంగా బహుజన సమాజ్ పార్టీ



- జనరల్ సెక్రటరీ జామ చంద్రం

నవతెలంగాణ-నవాబుపేట్

మండల కేంద్రంలోనీ బహుజన సమాజ పార్టీ కార్యాలయంలో గురువారం నవాబ్‌పేట పార్టీ అధ్యక్షులు కడిచర్ల సుధాకర్, మండల టీం అధ్వర్యంలో జరిగింది. పార్టీ కేడర్ క్యాంప్ నిర్వహించారు. కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం జనరల్ సెక్రెటరీ చంద్రం మాట్లాడుతూ.. బహుజనులు రాజ్యాధికారం వైపు నడవకపోతే భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతుందని బహుజనుల జీవితాలు పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే బీఎస్పీ అధికారంలోకి రావలసిందన్నారు. మీకెంతో మాకంత అనే నినాదంతో ముందుకు వెళుతున్నా ఏకైక పార్టీ బీఎస్పీ. మాయావతి నాయకత్వంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర అధ్యక్షుడు నాయకత్వంలో పని చేసేందుకు తెలంగాణ రాష్ట్ర బహుజన బంధువులకు పిలుపునిస్తోందన్నారు. కార్యక్రమానికి ముఖ్యవక్తగా గొల్ల సతీష్ రాష్ట్ర కా ఆర్డినేటర్ హాజరయ్యారు. చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి అబ్రహం లింకన్, రాజ మహేంద్ర వర్మ వైస్ ప్రెసిడెంట్ శ్రీశైలం, జనరల్ సెక్రటరీ జామ చంద్రం కడిచర్ల సుధాకర్ తదితరులున్నారు.

క్రీడా పాఠశాలలో ప్రవేశానికి మండల స్థాయిలో పోటీలు



నవతెలంగాణ-కోట్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో ప్రవేశం పొందేందుకు నాలుగవ తరగతి చదువుతున్న ఆసక్తి గల విద్యార్థులు హకీంపేట్ , అదిలాబాద్, కరీంనగర్‌లో ప్రవేశలకు మండల స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని బాల బాలికలకు మండల స్థాయిలో ఎంపిక జరుగుతుందని మండల విద్యాధికారి చంద్రప్ప ఓ ప్రకటనలో తెలిపారు. స్థలము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోట్ పల్లి 03.07.2023 జరుగుతుందని తెలిపారు. వివరాలకు దగ్గరలోనే ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన వారు జిల్లా స్థాయిలో 13, 14, .07.2023 తేదీలలో జిల్లా స్థాయిలో ఎంపికైన వారు రాష్ట్ర స్థాయిలో 28.07.2023, 29.07.2023 తేదీలలోఎంపిక కావాల్సి ఉంటుందని తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.వెంకట్రావు పీడీ కోట్ పల్లి 9849315184

భయం పోగొట్టి భరోసా కల్పిస్తున్న సీఎం కేసీఆర్

- జిల్లా కేంద్రంలో పోడు భూముల పట్టాల పంపిణీ
- ముఖ్యఅతిథిగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి







నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

గిరిజనులకు భయం పోగొట్టి భరోసా కల్పిస్తూ గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గిరిజనులకు భూములకు పట్టాలు పంపిణీ చేశారు. జిల్లాలో 436 మంది లబ్దిదారులకు 553 ఎకరాల భూమిపై హక్కులు కల్పిస్తున్నట్లు మంత్రి సబిత ఇంద్రారెడ్డి తెలిపారు. గిరిజనులు సాగు చేస్తున్న పొలంలో భయం పోగొట్టి భరోసా కల్పిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప సంచలన నిర్ణయం తీసుకున్నారని మంత్రి పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశానుసారం గిరిజనులకు పోడుభూముల పట్టాల పంపిణీ నేటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్నట్లు తెలిపారు. గిరిజన జాతి చరిత్రలో పోడు పట్టాల పంపిణీ సువర్ణాక్షరాలతో లిఖించే సందర్భమని లక్షా యాభై ఒక్క వేల మంది ఏకకాలంలో 4 లక్షల ఎకరాలకు భూయజ మానులు కాబోతున్నారన్నారు. అనేక సమీక్షలు చేసి, అనేక మందితో చర్చించి పోడు భూముల పట్టాల నిర్ణయంతో శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. 'మా తండాలో మా పాలనే' అన్న నినాదాన్ని సాకారం చేస్తూ 500 జనాభా ఉన్న 3 వేలపై చిలుకు తండాలకు గ్రామ పంచాయతీ లుగా మార్చటంతో ఆయా గ్రామాల్లో వారే సర్పంచ్లుగా ఉన్నారన్నారు. జిల్లాలోని తండాలలో కనీస సౌకర్యాల కల్పనకు 15 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. 100 యూనిట్ల లోపు విద్యుత్ వాడే ఎస్‌సి, ఎస్టీలకు ప్రభుత్వం విద్యుత్ అందిస్తుందన్నారు. జిల్లాలో 7 వేల ఇళ్లకు 100 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. సేవాలాల్ మహరాజ్ గారి జయంతి, వర్ధంతిలను అధికారికంగా ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. బంజారాల పేరు మీద ఉన్న హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోనే బంజారా భవన్ నిర్మించేలా సీఎం కేసీఆర్ ఆదేశాలు ఇచ్చి పూర్తి చేసి బంజారా ఆత్మగౌరవ భవనం పూర్తి చేయించారన్నారు. 2 కోట్లతో జిల్లాలోని 4 నియోజకవర్గలలో బంజారా భవన్‌లు నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఎస్టీ గురుకులాలు ఏర్పాటు చేసి ఒక్కో విద్యార్థిపై 1లక్ష 25 వేలు ఖర్చు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. 20 లక్షల ఓవర్సీస్ స్కాలర్ షిప్‌లు అందిస్తూ విద్యార్థుల విదేశీ విద్య కలను సీఎంకేసీఆర్ సాకారం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీ రంజిత్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ మెతుకు ఆనంద్, కొప్పుల మహేశ్వర రెడ్డి, పైలట్ రోహిత్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, ఆయా మండలాల జడ్పీటీసీ, ఎంపీపీలు, గిరిజనులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలి



- తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్

జూలై 6 నుండి నిరవధిక సమ్మె నోటీస్

నవతెలంగాణ-దారుర్

మండల ఎంపీడీవో ఎంపీఓలకు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ అన్నారు. జూలై 6 నుండి సమ్మెలోకి వెళుతున్నామని సమ్మె నోటీస్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సఫై కార్మికులు వాటర్ మేనులు, ఎలక్ట్రిషన్ కారోబార్ బిల్ కలెక్టర్లు స్వీపర్సు అటెండర్స్ అందరూ అనేక ఏండ్లుగా గ్రామాలు శుభ్రం చేస్తూ విధులు నిర్వహిస్తున్నారు. అనేక రకాల విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కనీస వేతనాలు రూ.19500 ఇవ్వకుండా రూ.8500 మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. జీవో 51 జీవ ప్రకారం మల్టీపర్పస్ విధానం రద్దుచేసి జీవోను సావరించాలన్నారు. ప్రమాద బీమా రూ.10 లక్షలు, సాధారణ మరణం చెందిన వారికి రూ.5 లక్షలుఇవ్వాలని, మట్టి ఖర్చులు రూ.30000 ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండలాధ్యక్ష కార్యదర్శులు అశోక్ రమేష్, గర్య నాయక్, బొనయ్య రాజు లోకియా చందర్ మల్లయ్య లాలయ్య సుదర్శన్ శ్రీనునాయక్ బాలయ్య శ్రీనివాస్ ఎల్లయ్య శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టలతో ఉద్యమాలను అపలేరు



- గిరిజన విద్యార్థి సంఘం నాయకుల ముందస్తు అరెస్టు
- గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్

నవతెలంగాణ-పరిగి

అక్రమ అరెస్టలతో ఉద్యమాలను అపలేరని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. చలో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి శుక్రవారం వెళ్తున్న గిరిజన విద్యార్థి సంఘం నాయకులను ముందస్తు అరెస్టు చేసి పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ అక్రమ అరెస్టలతో ఉద్యమాలను అపలేరు అన్నారు. హెల్త్ డైరెక్టర్ కడాల శ్రీనివాసరావు చేస్తున్న అవినీతి అక్రమాలపై కేసీఆర్‌కు విన్నవించడానికి వెళ్తున్న నాయకులను హౌస్ అరెస్టు చేసి పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించడం దుర్మార్గమన్నారు. ఏజెన్సీ చట్టాలకు తూటు పొడుస్తూ గిరిజన హక్కులను తుంగలో తొక్కుతూ, బందుప్రీతీ చాటుకుంటున్న హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు హెల్త్ డైరెక్టరా? బీఆర్ఎస్ నాయకుడా? అని ప్రశ్నించారు. అనేకమార్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుకు ఫిర్యాదు చేసినా ఇంత వరకు ఎటువంటి చర్యలూ తీసుకోలేదన్నారు. దీనిపై ముఖ్యమంత్రి కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు అనిల్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు గణేష్ నాయక్,అంబర్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలి



- కల్వకుర్తి ఆర్ డీఓ రాజేష్ కుమార్
- ఆమనగల్ చెంచు కాలనీలో పర్యటించిన రెవెన్యూ అధికారులు

నవతెలంగాణ-ఆమనగల్

అర్హులైన ప్రతి ఒక్క ఓటు హక్కు కలిగి ఉండాలని కల్వకుర్తి ఆర్ డీఓ రాజేష్ కుమార్ అన్నారు. చెంచు సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెంచు జంగయ్య, స్థానిక తహసీల్దార్ జ్యోతి తదితరులతో కలిసి శుక్రవారం ఆమనగల్ పట్టణంలోని చెంచు కాలనీలో కల్వకుర్తి ఆర్ డీఓ రాజేష్ కుమార్ పర్యటించారు. ఈసందర్భంగా చెంచు కుటుంబాలతో మాట్లాడి ప్రభుత్వ పరంగా వారికి అందుతున్న సంక్షేమ ప్రోత్సాహకాలను తెలుసుకున్నారు. కాలనీలో 18 చెంచు కుటుంబాలు నివసిస్తుండగా వారిలో కేవలం ముగ్గురికి మాత్రమే ఓటు హక్కు ఉన్నట్టు గుర్తించారు. 17 సంవత్సరాల వయస్సు పూర్తవుతున్న వారు తప్పనిసరిగా ఓటు హక్కు కలిగి ఉండాలని సూచించారు. మూడు రోజుల్లో ఆమనగల్, కడ్తాల్ మండలాలతో పాటు శంకర్ కొండ గ్రామాలకు చెందిన చెంచు కుటుంబాల్లో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటరు నమోదు చేయించాలని తహసీల్దార్ జ్యోతితో పాటు చెంచు సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెంచు జంగయ్యకు ఆర్ డీఓ రాజేష్ కుమార్ ఆదేశించారు.



పదవీ విరమణ అనంతరం కుటుంబంతో ఆనందంగా గడపాలి





- సోషల్ వెల్ఫేర్ తాలూకా అధికారి భీమ్‌రావు

నవతెలంగాణ-మర్పల్లి

ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం తమ కుటుంబ సభ్యులతో శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని సోషల్ వెల్ఫేర్ తాలూకా అధికారి భీమ్ రావు అన్నారు. సిరిపురం బాలుర హాస్టల్‌లో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన కే అంజమ్మ(కుక్కు)టి మొగులయ్య (కమాటి), మర్పల్లి బాలికల హాస్టల్‌లో వాచ్మెన్‌గా పనిచేస్తున్న ఎండి బషీరుద్దీన్‌లకు శుక్రవారం శాలువా పూలమాలలతో వారి కుటుంబ సభ్యులు, విద్యార్థుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. పదవీ విరమణ పొందిన వారు మాట్లాడుతూ 30 ఏండ్లుగా వారి సేవలను విద్యార్థుల కు అందిస్తూ వారి బాగో గులను చూసుకుంటూ ఆనందంగా గడిపామన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీరీత్య పదవీ విరమణ తప్పనిసరి అని ఉద్యోగంలో మంచి సేవలు అందించిన వారికి తప్పనిసరిగా మంచి పేరు వస్తుందని వారి సేవలను విద్యార్థులు అధికారులు ఎప్పుడు మరచిపోరన్నారు. కార్యక్రమంలో వార్డెన్లు తుల్జారామ్ గౌడ్, ఉమేందర్, సుమలత తదితరులు పాల్గొన్నారు.



పెద్దేముల్ మండల పాఠశాలలకు ట్యాబ్‌లను అందజేత



- ఏఎంఓ రవి గౌడ్

నవతెలంగాణ-పెద్దేముల్

పాఠశాలల సమగ్ర సమాచారాన్ని ఉన్నత అధికారులకు చేరవేసేందుకు ట్యాబ్‌లను పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారని ఏఎంఓ రవి గౌడ్ తెలిపారు. శుక్రవారం వికారాబాద్ డీఈఓ కార్యాలయంలో మండలంలోని 46 ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలల పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ట్యాబ్‌లను ఏఎంఓ రవి గౌడ్ అందజేశారు. ట్యాబ్‌ల ద్వారా విద్యార్థుల వివరాలు, రోజువారి మధ్యాహ్నం భోజనం నమోదు, కిఆర్ కోడ్ స్కాన్ చేయడం తెలిపారు. ట్యాబ్ ద్వారా తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు వినిపించవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





మర్పల్లి మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుడు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గాయకుడు సాయిచంద్‌కు అంబేద్కర్ విగ్రహం వద్ద సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బీఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ యువజన సంఘం బాబు జగ్జీవన్ రామ్ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. నవతెలంగాణ-మర్పల్లి

ప్రజా ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట



- ఎమ్మెల్యే గుర్కజైపాల్ యాదవ్
- అనారోగ్య బాధితురాలికి ఎల్‌ఓసీ చెక్కు అందజేత

నవతెలంగాణ-ఆమనగల్

సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ అన్నారు. మండలంలోని కొత్త కుంట తాండా గ్రామ పంచాయతీకి చెందిన కేతావత్ శాంతి అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్‌లోని నీమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఈ నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న శాంతి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.1.25 లక్షల చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ హైదరాబాద్‌లోని తన నివాసంలో స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబానికి అందజేశారు. ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరినీ ఆదుకోవాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దోనాదుల కుమార్, సర్పంచ్ శోభా చందు నాయక్, నాయకులు శ్రీరాములు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ



నవతెలంగాణ-పరిగి

సీఎం సహాయనిధి నిరుపేదలకు కొండంత అండ అని పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం పరిగి పట్టణ కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సహకారంతో రూ.55 వేల చెక్కును పరిగి పట్టణ కేంద్రానికి చెందిన ఎరుకలి తులసికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కులను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి పట్టణవాసులు తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసు నిందితుడికి ఐదేండ్ల జైలు శిక్ష

రూ.5వేల జరిమానా

నవతెలంగాణ-కొత్తూరు

హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడికి ఐదేండ్ల జైలు శిక్షతోపాటు, రూ. ఐదు వేల జరిమానా విధించిన ఘటన శుక్రవారం కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని తీగాపూర్ గ్రామానికి చెందిన గోపన మోని కృష్ణయ్యపై కొత్తూరు మున్సిపాలిటీకి చెందిన రామానుజాపురం బాలరాజు కొత్తూరు బస్టాండ్ సమీపంలో 2021 సంవత్సరంలో హత్యాయత్నం చేశాడు. అతని భార్య గోపన మోని మాధవి ఫిర్యాదు మేరకు కొత్తూరు పోలీసులు కేసు నమోదు చేశారు. నాటినుండి నేటి వరకు కోర్టులో విచారణ కొనసాగింది. దీంతో శుక్రవారం షాద్‌నగర్ సెషన్ జడ్జి నిందితుడికి ఐదేండ్ల జైలు శిక్షతోపాటు ఐదు వేల రూపాయల జరిమానా చెల్లించాలని తీర్పునిచ్చారు.

కార్ల నిందుతులు అరెస్టు

మాదాపూర్ డీసీపీ శిల్పవల్లి



నవతెలంగాణ-మియాపూర్

జల్సాలకు అలవాటుపడి ఖరీదైన కార్లు తిరగాలని వ్యామోహంలో కార్లను చోరీ చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్టు మాదాపూర్ డీసీపీ శిల్పవల్లి తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆమె తెలిపిన వివరాల ప్రకారం గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఖరీదైన బీఎండబ్ల్యూ కార్లను చోరీ చేస్తున్న నిందితుడిని అరెస్ట్ చేశారు. వెబ్ సైట్ డెవలపర్‌గా పని చేస్తున్న నిందితుడు అరుణ్ రెడ్డి బాగా రద్దీగా ఉండే పార్కింగ్ స్థలాల్లో యాజమానుల వద్ద వాలెట్ పార్కింగ్ పేరుతో కార్ల తాళాలు తీసుకుని కార్‌తో అక్కడి నుంచి పరారవుతున్నాడు. చోరీ చేసిన తర్వాత కార్లకు నకిలీ నంబర్ ప్లేట్లు పేట్టి విలాసంగా తిరుగుతున్నాడు. ఆ నిందితుడు కొత్తగూడెం జిల్లాకు చెందిన బైరెడ్డి అరుణ్ రెడ్డి అని గుర్తించారు. కారు యజమానులు భవిష్యత్ లో వాలెట్ పార్కింగ్ విషయంలో ఒకటికి రెండుసార్లు ఆలోచించి, ఆ వ్యక్తులు సరైన వ్యక్తులు కాదా గుర్తించి తమ కారు తాళాలను పార్కింగ్ సిబ్బం దికి అప్పజెప్పాలని ఆమె సూచించారు.ఈ సమావేశంలో క్రైమ్ డీసీపీ నరసింహా రెడ్డి,ఏసీపీ సిహెచ్ రఘునందన్‌రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

- చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి



నవతెలంగాణ-గండిపేట్

పేదలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని చేవెళ్ళ ఎంపీ. డాక్టర్ రంజిత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నార్సింగి మున్సిపాల్టీలోని 6వ వార్డుకు చెందిన దుడ్డు శ్రీశైలం మృతి చెందడంతో ఆయన భార్య దుడ్డు రోజా రాణికి మంజూరైన రూ.60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అండగా ఉంటూ, ఆపదల్లో ఉన్న వారికి చేయూతనిస్తున్నట్టు తెలిపారు. ఆనారోగ్యంతో ఆస్పత్రిల్లో ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సహాయం అందిస్తున్నట్టు చెప్పారు. ప్రజా సంక్షేమానికి కేసీఆర్ సర్కా రు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంల్లో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కోకాపేట్‌ల్లో యాక్సిస్ బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి



నవతెలంగాణ-గండిపేట్

కోకాపేట్‌ల్లో నూతనంగా ఏర్పాటు చేసిన యాక్సిస్ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి అన్నారు. శుక్రవారం నార్సింగి మున్సిపాలిటీలోని ఐదోవ వార్డులో నూతన యాక్సిస్ బ్యాంక్ బ్రాంచీను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నగరీ కరణ పెరుగుతున్న కొద్ది బ్యాంకుల సేవలు అవసరమన్నారు. రాబోయో రోజుల్లో కోకాపేట్‌ను మరింత అభివృద్ధిల్లో చేస్తామన్నారు. ఈ కార్యక్రమంల్లో జైపాల్‌రెడ్డి, దామ రామ్, రేవతి, రోహిణీ, హరినాథ్, శివ ప్రసాద్, నార్సింగి మున్సిపల్ బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు విశ్వనాథ్ నాయకులు పాల్గొన్నారు.

'ఇంటింటికీ బీజేపీ ప్రచారం'



నవతెలంగాణ-గండిపేట్

మోడీ సర్కారు చేస్తున్న విజయాలను ప్రతి ఇంటికీ ప్రచారం చేయాలని మణికొండ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు అద్యక్షులు చిల్కూరి బీరప్ప అన్నారు. శుక్రవారం మణికొండ మున్సిపలిటీ క్వాటర్స్, ఎంప్లాయిస్ కాలనీల్లో మహ జన సంపర్క్ భాగంగా ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. కార్యక్ర మంలో కౌన్సిలర్ వందన, శ్వేత, కో-ఆప్షన్ సభ్యులు లక్ష్మీ, జిల్లా నాయకులు ఇందిరా, సత్యనాయరాణ,నర్సయ్యచారి,రవికాంత్‌రెడ్డి, వినోద్, వెంకటచారి, అనంద్ రావు, ప్రతాప్‌రెడ్డి, సంగీత, సుజాత, వెంకట్‌రెడ్డి, కాలనీవాసులు ఉన్నారు.

ప్రజాసేవలో సాయి మైత్రి హాస్పిటల్‌లో అందరికీ మెరుగైన వైద్య సేవలు

డాక్టర్ జె శ్రీనివాస్ రెడ్డి ఎంబీబీఎస్



నవతెలంగాణ-షాద్‌నగర్

షాద్ నగర్ పట్టణ కేంద్రంలో సాయి మైత్రి హాస్పిటల్ నిరంతరం ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ముందంజలో ఉందని డాక్టర్ జె శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు తమ వంతుగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఆస్పత్రికి వచ్చే రోగుల శ్రేయస్సు కోసం ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజల మన్ననలను పొందుతున్నట్టు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలోనే తమకు తృప్తి ఉంటుందన్నారు. వైద్య సేవలు అందించడంలో తాము ఎప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. డబ్బులే లక్ష్యంగా కాకుండా సేవాగుణంతో పనిచేయడానికి ముందుంటామని తెలిపారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- అంతర్జాతీయంగా పేరొందుతున్న తెలంగాణ రాష్ట్రం
- ఏడబ్ల్యూఎస్ సహకారంతో అధునాతనంగా జడ్పీ పాఠశాలు, ● ఆదర్శ పాఠశాల మరమ్మతులు
- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-కందుకూరు

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలు తీర్చిదిద్దుతున్నట్టు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. కందుకూరు మండల నేదునూరు గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి అధ్యక్షతన ఏడబ్ల్యూఎస్ సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మౌలిక వసతులు, ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతుల పనులు జిల్లా చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డితో కలసి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం లోని నేదునూరు గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ , ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలలో అమెజాన్ సంస్థ వారి సహకారంతో కల్పించిన ఆధునిక వసతులతో తీర్చిదిద్దిన పాఠశాలను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అమెజాన్ కంపెనీ సహకారంతో బిగ్ స్పేస్-సైన్స్ అండ్ టెక్నాలజీ ల్యాబ్, డైనింగ్‌హాల్, కిచెన్ షెడ్, టాయిలెట్స్,15 స్పోర్ట్స్ కిట్స్, కంప్యూటర్ ల్యాబ్ కోసం 5 ల్యాబ్ టాప్‌లు, సభా వేదిక, క్రీడాప్రాంగణం ఆధునీకరణ తదితర సౌకర్యాలు కల్పించిన అమె జాన్ సంస్థ ప్రతినిధులను అభినందించారు. మన ఊరు మన బడి-మన బస్తీ మన బడిలో భాగంగా సకల హంగులతో,12 రకాల సౌకర్యాలతో రాష్ట్ర వ్యాప్తంగా తీర్చిదిద్దిన 1000 పాఠశాలల లాగే నెదనురు పాఠశాలకు సకల హంగులు వచ్చా యన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న దాదాపు 25 లక్షల మంది విద్యార్థులకు రూ.136 కోట్లతో రెండు జతల యూనిఫామ్స్, రూ.190 కోట్లతో ఉచితంగా టెక్స్ట్ బుక్స్, ఏడాదికి రూ. 35 కోట్ల వ్యయంతో రాగి జావా ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్టు వెల్లడించారు. 12 లక్షల మంది విద్యార్థులకు రూ.56 కోట్ల విలువ ఉన్న నోట్‌బుక్స్ ,రూ. 34.25 కోట్ల విలువ చేసే ట్యాబ్స్ 20 వేల మంది టీచర్స్‌కు నేడు అందిస్తున్నట్టు తెలిపారు. మనఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా మొదటి విడతగా 9123 పాఠశాలలో రూ. 3497.62 కోట్లతో పనులు చేపట్టి దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా దాదాపు 1000 పాఠశాలలను ఏకకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రారంభిం చినట్టు తెలిపారు. పెద్ద ఎత్తున విద్యారంగానికి నిధులు కేటాయిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సీఎంకేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణా విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడేలా తయారు కావలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష అని అన్నారు. జిల్లాలో రూ. 6 కోట్లతో టెక్స్ట్ బుక్స్,రూ.10 కోట్ల 50 లక్షలతో 1.65 లక్షల మంది రెండు జతల యూనిఫామ్ లు, రూ.5 కోట్ల విలువ చేసే 72 వేల మంది విద్యార్థులకు నోట్ బుక్స్. రూ.18.15 లక్షలతో రాగి జావా, రూ. 1.6 కోట్ల విలువ చేసే 1058 ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు పంపిణీ చేసినట్టు చెప్పారు. 1200 కి పైగా గురుకులాలలో ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం రూ.లక్షా 20 వేలు వెచ్చిందన్నారు. దేశమంతా తెలంగాణ వైపు చూసేలా పలు కార్యక్రమాలు, డిజిటల్ తరగతి గదులు కూడా ప్రారంభించుకుంటున్నట్టు తెలిపారు.అనంతరం విద్యార్థులకు మంత్రి రాగి జావా అందించారు. అంతకుముందే బోనాలు, పోతారాజుల విన్యాసాలు, కోలాటాలు, డప్పులు వాయిస్తూ మంత్రితో పాటు అమెజాన్ ప్రతినిధులకు విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. విద్యార్థులు గిరిజన మహిళలతో కలిసి విదేశాల నుంచి వచ్చిన అమెజాన్ ప్రతినిధులు నృత్యం చేశారు.ఈ కార్యక్రమంలో అమెజాన్ గ్లోబల్ హెడ్ కార్నలియ రాబిన్సన్, డేటా సెంటర్ డైరెక్టర్ సాజి పీకె ఎంపీపీ మంద జ్యోతి పాండు, మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కందుకూరు సహకార సంఘం చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ గంగుల శమంతా ప్రభాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ బి.శ్రీనివాస్, డీఈవో సుశీందర్‌రావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయు రాలు వరలక్ష్మి, ఎంపీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ మహిళా మండలా ధ్యక్షురాలు ఇందిరమ్మ దేవేందర్, కాకి రాములు, సురేష్, సర్పంచులు యాలాల శ్రీనివాస్, నరేందర్ గౌడ్, సోమ్లా నాయక్, శ్రీనివాస్, రైతుబంధు మండల అధ్యక్షులు రాంభూపాల్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సోలిపేట అమరేందర్‌రెడ్డి, నాయకులు కల్యాణ్‌కార్ రూప్ చందర్, డైరెక్టర్ సాదా పాండురంగారెడ్డి, మహిళా సంఘం నాయరాలు జయమ్మ రాజు, పంచాయతీ కార్యదర్శి నీలం రాఘవేందర్, మాజీ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, బొక్క దీక్షిత్ రెడ్డి, నాయకులు వెంకటయ్య, యువజన విభాగం నరేష్ ఉన్నారు.






విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాడుదాం

- ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉచిత పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందించాలనీ డిమాండ్
- ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి
- ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు



నవతెలంగాణ-శంషాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కారం చేయకపోతే సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం శంషాబాద్‌లో స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) రంగారెడ్డి జిల్లా కమిటీ విస్తృతస్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు కె. వై. ప్రణయ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టి. నాగ రాజు పాల్గొన్ని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందనీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు రాష్ట్రంలో సుమారు 4,700 కోట్ల రూపాయల ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అద్భుతంగా ఉందని చెబుతున్న రాష్ట్ర



ప్రభుత్వం 24 వేల మంది టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నా వాటిని ఎందుకు భర్తీ చేయలేదని ప్రశ్నించారు. పాఠశాలలు ప్రారంభమై 15 రోజులు గడుస్తున్నా ఇంకా విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్స్ పూర్తిస్థాయిలో అందజేయలేదన్నారు. మౌలిక వసతులు, సిబ్బంది కొరత కారణంగా ప్రభుత్వ విద్యా సంస్థలు దీనావస్థకు చేరుకుంటున్నాయని అన్నారు. ప్రయివేటు పాఠశాలల్లో ప్రభుత్వ నియంత్రణ లేక ఇష్టా రీతిన ఎవరికి వారే ఫీజులు పెంచి తల్లిదండ్రుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దోపిడీ చేస్తున్న ప్రయివేటు పాఠశాల పై చాలాచోట్ల దాడులు నిర్వహించి కట్టడి చేయడం జరిగిందన్నారు. ప్రయివేటు పాఠశాలల దోపిడి అరికట్టాలంటే ఖచ్చితమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని వెంటనే అమలులోకి తీసుకురావాలని అందుకు తగిన వివిధ విధానాలు నిర్ణయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేజీబీవీ గురుకుల ఎస్ఎంహెచ్ హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శంకర్, ఉపాధ్యక్షులు మస్కు చరణ్, శివ, సహాయ కార్యదర్శులు శివ, సిద్దు, జిల్లా కమిటీ సభ్యులు శ్రీకాంత్, కుర్మిద్ద శివ, స్టాలిన్, సుమంత్, తరాంగ్, నాయకులు సంపత్, జ్యోతిబోస్, లక్ష్మణ్, మధు, వంశీ , అర్జున్, వేణు , జయశ్రీ , దివ్య ప్రసాద్, కౌశిక్, వినయ్, తరుణ్ తో పాటు 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు గ్రూప్-4 పరీక్షకు పకడ్బందీ చర్యలు

వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి




నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

నేడు గ్రూప్-4 పరీక్షకు పకడ్బందీగా నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్టు వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. నేడు గ్రూప్ -4 పరీక్షల నిర్వహణపై శుక్రవారం టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ బి. జనార్ధన్‌రెడ్డి ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, తగు సూచనలు, మార్గదర్శకాలను నిర్దేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రూప్-4 పరీక్షలకు జిల్లాలో 18,120 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారనీ , అందుకుగానూ 67 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు 13 రూట్స్‌ను గుర్తించినట్టు తెలిపారు.ఈ పరీక్షల నిర్వహణపై ఎగ్జామినేషన్ చీఫ్ సూపరింటెండెంట్‌లు, లైసెన్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి విధుల నిర్వహణపై తగు సూచనలు, సలహాలు చేసినట్టు తెలిఆపరు. అనంతరం అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రైనీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డీఆర్వో అశోక్ కుమార్, డీఈవో రేణుకాదేవి, డీడబ్ల్యుఓ లలిత కుమారిలతో కలిసి గ్రూప్-4 పరీక్షల్లో విధులు నిర్వహించే చీఫ్ సూపరింటెండెంట్‌లు, లైసెన్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు, అధికారులతో జూమ్ మీటింగ్ ఏర్పాటు చేసి పరీక్షా కేంద్రాల్లో వివిధ మౌలిక సదుపాయాల కల్పన, విధుల్లో నిర్వహించాల్సిన బాధ్యతలు, అనుసరించాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలకు హాజరయ్యే అభ్య ర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రాల్లో అన్ని మౌలిక సదు పాయాలు కల్పించాల న్నారు. పరీక్షలను ఏలాంటి పొరపాట్లకు తావునీయకుండా అధికారు లందరూ సమన్వయంతో పని చేసి, పరీక్ష సజావుగా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధికారులు ముందస్తుగా పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, అవసరమైన అన్ని ఏర్పాట్లు సరి చేసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్లు అనుమతించొద్దన్నారు. పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పా టు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు ఉదయం 9:45 గంటలకు, మధ్యాహ్నం 2:15 తర్వాత ఎవరిని అనుమతించరాదన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రత ఏర్పాటు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. పట్టణ శివార్లలో ఉన్న పరీక్షా కేంద్రాల సమీపంలో భోజన సౌకర్యం అనుమతించాలని తెలిపారు. విద్యార్థినీలకు ప్రత్యేకంగా మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో గ్రూప్-4 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఏమైనా సందేహాలు, సమస్యలుంటే, నివృత్తి చేసుకునేందుకు కంట్రోల్ రూము ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అభ్యర్థులు హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్ 7995061192 ను సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

మేడిపల్లి సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని పునరుద్ధరించాలి

- మాజీ ఎంపీటీసీ మోటే శ్రీశైలం
- జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని మేడిపల్లిలో మూత పడిన సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని పునరు ద్ధరించాలని మాజీ ఎంపీటీసీ మోటే శ్రీశైలం ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మేడిపల్లి గ్రామస్తులు బాలుర వసతి గృహాన్ని పునరుద్ధరించాలని రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ తిరుపతిరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ శ్రీశైలం మాట్లాడుతూ గతంలో ఈ హాస్టల్లో చదువుకున్న విద్యార్థులు ఉన్నంత శిఖరాలకు ఎదిగారని గుర్తు చేశారు. అప్పుడు ఉన్న హాస్టల్ అధికారులు పది నుంచి 8వ తరగతికి విద్యార్థుల సంఖ్య తగ్గించడంతో రాను రాను తగ్గిపోయిందన్నారు. రంగా రెడ్డి జిల్లా చుట్టుపక్కల మండలాల విద్యార్థులు ఈ హాస్టల్లో చదువుకుని ఎంతోమంది విద్యార్థులు ప్రతిభవంతులై ఉద్యోగాలు సంపాదించారని తెలిపారు. మేడిపల్లి సాంఘిక సంక్షేమ హాస్టల్లో మూతపడేయడం అధికారుల చేతగాని తనంగా భావించాల్సి వస్తుందన్నారు. ప్రస్తుత కాలంలో ఎంతోమంది కార్మికులు ఉపాధి కోసం ఇక్కడ వలస వచ్చి జీవనం సాగిస్తున్నారని, వారి పిల్లల కోసం ఈ హాస్టల్‌ను పునరుద్ధరించాలని శ్రీశైలం డిమాండ్ చేశారు. ఈ వసతి గృహం మూతపడడంతో సాంఘిక సంక్షేమ హాస్టల్ ఆసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు మేడిపల్లి సాంఘిక సంక్షేమ వసతి గృహన్ని పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎస్ మల్లేష్, మేకల నాగరాజు, గడ్డం శ్రీలక్ష్మి కుమార్, కలకొండ లావణ్య ఆంజనేయులు, కీర్తి, మహేందర్, జంగయ్య, మహేష్, జంగయ్య శ్రీకాంత్, సురేష్, భాస్కర్ ఉన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

- ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని రక్షించడమే మాధ్యేయం
- వివా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్



నవతెలంగాణ షాద్‌నగర్

వైద్యరంగంలో డబ్బులే పరమావధిగా కాకుండా ప్రజా ఆరోగ్యాన్ని కాపాడటమే తమ లక్ష్యమని వివ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా నవ తెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాద్ నగర్ పట్టణ పరిసరాల ప్రాంత ప్రజలకు ఎల్లవేళలా నాణ్యమైన వైద్యం అందించడానికి తమ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మార్గమధ్యంలో సరైన వైద్యం అందక చనిపోయిన వాళ్ళు ఎంతోమంది ఉన్నారని అలాంటి వారి ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా తమ ఆస్పత్రి పని చేస్తుందన్నారు. గతంలో సరైన వైద్యం అందాలంటే హైదరాబాద్‌కి వెళ్లాల్సిందే కానీ ఇప్పుడు పరిస్థితి మారిందని అన్ని రకాల వైద్య సేవలు తమ ఆస్పత్రిలోనే అందిస్తూ, సరైన పరికరాలతో ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటామని చెప్పడానికి ఎంతో సంతోషిస్తున్నామని తెలిపారు. డబ్బుకు ప్రాధాన్యత ఇవ్వకుండా మనిషి ప్రాణాలను కాపాడడమే తమ హాస్పిటల్ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రారంభించిన అతి తక్కువ కాలంలోనే ప్రజల మెప్పు పొందిన వివ ఆస్పత్రి ప్రజా వైద్యరంగంలో ముందు నిలిచిందని డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన ధరలతో వైద్యం అందించేందుకు వివ హాస్పిటల్ ముందు వరుసలో ఉందని ఆయన వెల్లడించారు. ఇప్పటికే హాస్పిటల్ ప్రారంభించినప్పటి నుంచి ఎంతోమంది ప్రాణాలు రక్షించి ఎన్నో కుటుంబాలను కాపాడిన ఘనత తమ ఆస్పత్రికి ఉందని తెలిపారు. ఎన్నో రకాల శాస్త్ర చికిత్సలు చేసిన ఘనత వివ హాస్పిటల్ కు దక్కుతుందని వివరించారు.



'ప్రజాసేవలో సాయి మైత్రి హాస్పిటల్‌లో అందరికీ మెరుగైన వైద్య సేవలు'

నవతెలంగాణ-షాద్ నగర్

షాద్ నగర్ పట్టణ కేంద్రంలో సాయి మైత్రి హాస్పిటల్ నిరంతరం ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ముందంజలో ఉందని డాక్టర్ జె శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు తమ వంతుగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఆస్పత్రికి వచ్చే రోగుల శ్రేయస్సు కోసం ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజల మన్ననలను పొందుతున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలోనే తమకు తృప్తి ఉంటుందన్నారు. వైద్య సేవలు అందించడంలో తాము ఎప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. డబ్బులే లక్ష్యంగా కాకుండా సేవాగుణంతో పనిచేయడానికి ముందుంటామని తెలిపారు.

'అందరికీ అందుబాటులో నాణ్యమైన వైద్యం'



నవతెలంగాణ-షాద్‌నగర్

గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా 15 ఏండ్లుగా వైద్యం అందిస్తూ ప్రజాదారణ పొందిన యశ్వంత్ ఆర్థోపెడిక్ హాస్పిటల్ అని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రఘుపతి అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా నవ తెలంగాణతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ షాద్నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులో ఉన్న యశ్వంత్ ఆర్థోపెడిక్ ఆస్పత్రిలో సామాన్య ప్రజానీకానికి అనువైన వైద్య సేవలు అందిస్తామన్నారు. ఎలాంటి లాభా పేక్ష లేకుండా పేదలకు నిత్యం అందుబాటులో ఉంటూ మానవసేవే మాధవసేవగా సేవలందిస్తున్నామన్నారు. తక్కువ ఖర్చుతో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించి వారికి అండగా ఉంటామన్నారు.

మెథడిస్ట్ చర్చ్ లీడర్‌గా సీనియర్ డాక్టర్ పి.సాధు సత్యానందన్

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి



మెథడిస్ట్ చర్చ్ ఏఎస్ లే లీడర్‌గా సీనియర్ డాక్టర్ పి.సాధు సత్యానందన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక వికారాబాద్ జిల్లా కేంద్రంలో మెథడిస్టి చర్చ్‌లో ముఖ్యమైన సమావేశం నిర్వహించారు. చర్చ్ అభివృద్ధికి పాటుపడాలని బెంజిమెన్ సూచించారు. నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నాడు. లీడర్‌గా సీనియర్ డాక్టర్ పి.సాధు సత్యానందన్‌ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అందరం కలిసి కట్టుగా ఉండాలన్నారు. తనను ఏకగ్రీవంగాఎన్నుకున్నందుకు బెంజిమెన్‌కి, చర్చ్ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానని తెలిపారు.

తాటిచెట్టు పైనుంచి జారిపడి గీత కార్మికుడు మృతి

నవతెలంగాణ-ఆమనగల్



ప్రమాద వశాత్తు తాటిచెట్టు పైనుంచి జారిపడి గీత కార్మికుడు మృతి చెందిన ఘటన శుక్రవారం కడ్తాల్ మండల పరిధిలోని చరికొండలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చరికొండ గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు వల్లభుదాసు నరసింహ (55) తన విధులలో భాగంగా కల్లు దిం పడానికి తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తూ నడుమును ఉన్న మొకుతాడు గొలుసు తెగిపోయి చెట్టు పైనుంచి జారి కింద పడ్డాడు. ప్రమాదంలో పలుచోట్ల గాయాల పాలైన నరసింహ ను చికిత్స నిమిత్తం ప్రయివేట్ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించి మృతి చెందినట్టు తెలిపారు. మృతుని కుమారుడు యాదగిరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ హరిశంకర్ గౌడ్ తెలిపారు.

ప్రధాన మంత్రి పాలనలపై ఇంటింటికీ ప్రచారం





● బీజేపీ మండలాధ్యక్షులు శేరి రాంరెడ్డి

నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని దొంగఎన్కెపల్లి గ్రామం బూత్ నం-18లో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం భాగంగా కేంద్ర ప్రభుత్వం తొమ్మిదేండ్లలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను దొంగఎన్కెపల్లి సర్పంచ్ అశోక్ రెడ్డి, గ్రామ పెద్దలకు, ఇంటింటికీ తిరిగి బీజేపీ కార్యక్రమాలను వివరించారని బీజేపీ మండలాధ్యక్షులు శేరి రాంరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు శేరి రాంరెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు శేరి కిష్టారెడ్డి, అజయ్ కుమార్ రెడ్డి, ఆంజనేయులు, నాగేంద్రం, మణికంఠ, శివాజీ, రాఘవ రెడ్డి, గోపాల్, మల్‌రెడ్డి, అనిల్ కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి



● కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-రాజేంద్రనగర్

ప్రధాని మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలందరికీ అందేవిధంగా ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్తా కృషి చేయాలని మైలార్దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాటేదాన్‌లో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శక్తి కేంద్రం ఇన్‌చార్జిలు, మోర్చల అధ్యక్షుల సమావేశానికి తమిళనాడు రాష్ట్ర ఉపఅధ్యక్షు లు లింగోధరన్‌తో కలిసి కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ 9 ఏండ్ల సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. సంబంధించిన బూత్ కమిటీ లిస్ట్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని మోర్చల అధ్యక్షుల కు సూచించారు. బూత్ స్థాయి నుంచి సంస్థాగతంగా పార్టీని అన్ని రంగాల్లో బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కష్ట పడి పనిచేయాలని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జోగి రవి, బుచ్చి రెడ్డి, సంతు గౌడ్, సురేష్ ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి, పాండు యాదవ్, మైభూ, జగన్, మురళీధర్ రెడ్డి, వెంకట రమణ గుప్త, బాబు, శరణమ్మ, భాగ్య లక్ష్మీ, మాజర్, ప్రభుదాస్, శేఖర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య





నవతెలంగాణ పరిగి

మనస్థాపానికి గురై మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం పరిగి పట్టణ కేంద్రంలో జరిగింది. ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం సాయి కృష్ణ కాలనీకి చెందిన మాధవి (32) సీఎస్సీ కేంద్రాన్ని నడుపుతుంది. ఇటీవల కొత్త ఇల్లు నిర్మించుకున్నారు. భర్తకు యాక్సిడెంట్ కావడంతో కుటుంబ భారం మోయడంతో తీవ్ర ఇబ్బందులుకు గురై మనస్థాపానికి గురి కావడంతో శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. భర్త రవి కాంత్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

సాగులో ఉన్న గిరిజనులకు ఫారెస్ట్ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి



● ఆర్డిఓ కార్యాలయం ఎదుట గిరిజన సంఘం సీపీఐ(ఎం) ఆందోళన

నవతెలంగాణ వికారాబాద్ ప్రతినిధి

మండల పరిధిలోని పీసీఎం తన గ్రామపంచాయతీలో సాగులో ఉన్న గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీను నాయక్, రైతు సంఘం జిల్లా నాయకులు సుదర్శన్, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఆరు మహిపాల్ లు గిరిజనులు కలిసి ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, మెమోరడం ఇచ్చి ప్రభుత్వం డిమాండ్ చేశారు. పిసిఎం తండా గ్రామపంచాయతీలో పరిధిలోని జీడిగడ్డ సెరిగడ్డ, పీసీఎం తండాలో నివసిస్తున్న గిరిజనులు 100 సంవత్సరాలు నుండి ఫారెస్ట్ భూముల్లో సర్వేనెంబర్ 20, 30, 274లలో 120 ఎకరాలలో 80 కుటుంబాలు వరకు వందేండ్ల నుండి ప్రభుత్వ ఫారెస్ట్ భూములలో సాగులో ఉన్నారని రెవెన్యూ అధికారులు ఫారెస్ట్ అధికారులు అనేకసార్లు జాయింట్ సర్వే చేసి పట్టాలు ఇస్తామని మాట ఇచ్చి నేడు మాట తప్పరన్నారు. జిల్లా మంత్రి జిల్లా కలెక్టర్ ప్రభుత్వం వెంటనే సాగులో ఉన్న నిజమైన పేదలకు ఫారెస్టు పోడు భూములు మళ్లీ సర్వే చేసి పట్టలు ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ఫారెస్ట్ అధికారులు గిరిజన సంక్షేమ అధికారులు మళ్ళీ సమావేశం నిర్వహించి జెంట్స్ సర్వేచేసి నిజమైన పేదలకు పట్టలు ఇవ్వాలని లేనిచో 3వతేదీన కలెక్టరేట్ ముట్టడించి ఆందోళన చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీను నాయక్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సుదర్శన్, సర్పంచ్ సునీత భాయ్ శంకర్ నాయక్ చందర్ నాయక్ సంతోష్ నాయక్ తూకారా ం నీలి భాయ్ మంగ్లీ బాయ్ శాంతి బాయ్ చందర్ నాయక్ వెంకట్ శ్రీను లాలయ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

అతిరుద్ర మహాయాగానికి రావాలని నాయకులకు ఎమ్మెల్యే ఆహ్వానం















నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం, వర్షాలు కురవాలని, గ్రామాలంతా పచ్చగా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని జులై 3 నుండి 13వరకు నిర్వహిస్తున్న శ్రీ రాజశ్యామల, శత చండీ సౌర, లక్ష్మీ సుదర్శన సహిత అతిరుద్ర మహాయాగానికి కావాలని కోరుతూ శుక్రవారం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని, చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డిని, వికారాబాద్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డిని, వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్‌ను, పరిగి ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డిని, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని యాగం కార్యక్రమానికి ఆహ్వానించారు.

సునామీల సుంకిరెడ్డి ర్యాలీ





● సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ నేతలు

● కడ్తాల్ నుంచి ఆమనగల్, వెల్దండ మీదుగా కల్వకుర్తి వరకు భారీ ర్యాలీ

● అధైర్య పడవద్దు ఆదుకుంటానని హామీ

నవతెలంగాణ-ఆమనగల్

గతంలో ఎన్నడూ లేని విధంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కాంగ్రెస్‌ల చేరిన సందర్భంగా ఆపార్టీ నాయకులు శుక్రవారం చేపట్టిన స్వాగతోత్సవ ర్యాలీ కల్వకుర్తి నియోజకవర్గంలో సునామీని తలపించేలా కొనసాగింది. ఐక్యత ఫౌండేషన్ పేరుతో నియోజకవర్గంలో అతి తక్కువ సమయంలో ప్రతి గ్రామానికి పరిచయమైన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గత సోమవారం రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, వంశీచంద్ రెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఏఐసీసీ ముఖ్య నాయకుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడంతో కల్వకుర్తి నియోజకవర్గ రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. ఈనేపథ్యంలో కాంగ్రెస్‌లో చేరిన అనంతరం తొలిసారి నియోజకవర్గానికి విచ్చేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఊరు వాడా అనే తేడాలేకుండా కడ్తాల్ మండల కేంద్రము నుంచి శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి గుండా ఆమనగల్, వెల్దండ మీదుగా కల్వకుర్తి వరకు సాగిన సుంకిరెడ్డి ర్యాలీకి పార్టీ శ్రేణులు, ఆయన అభిమానులు అడుగు అడుగునా గజమాలలు, శాలువాలతో సన్మానిస్తూ బ్రహ్మారథం పట్టారు. ర్యాలీలో భాగంగా మైసిగండి అమ్మవారి ఆలయంలో సుంకిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆమనగల్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి, అమరవీరుల స్థూపానికి, రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కల్వకుర్తి పట్టణంలో జరిగిన ర్యాలీ ముగింపు సమావేశంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆపద సమయాల్లో ఎవరు అధైర్యపడవద్దని వారిని ఆదుకోవడానికి తాను స్థాపించిన ఐక్యత ఫౌండేషన్ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ ఎక్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, సుంకిరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.



అడవి బిడ్డలకు సాగు భూమిపై హక్కులు



● విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

● పోడు భూముల పట్టాలు అందుకున్న రాంపూర్, పులిచింత మడుగు గ్రామ వాసులు

నవతెలంగాణ-దారుర్

అడవి బిడ్డలు దశాబ్దాలుగా సాగు చేస్తున్న భూమి పై హక్కులు కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జెడ్పి చైర్ పర్సన్ సునితా మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ గౌరవ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి, ఎమ్మెల్సీ గౌరవ సురభి వానిదేవి, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పోడు భూముల పట్టా సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. జిల్లా వ్యాప్తంగా 436 మంది గిరిజన రైతులకు 552.30 ఎకరాల పై హక్కులు కల్పిస్తూ... పట్టా పత్రాలను అందజేశారు. సాగులో ఉన్న భూమి పై హక్కులు కల్పించడంతో పాటు సాగునీరు, విద్యుత్తు, రైతు బంధు అందించారన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ నారాయణ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ సర్పంచులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బస్సు లేక విద్యార్థులకు తప్పని తిప్పలు



నవతెలంగాణ-కేశంపేట

ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం విద్యా భివృద్ధి కోసం ఎన్నో ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలు చేపడుతుంటే మరోవైపు కొన్ని గ్రామాలలో బస్సు సౌకర్యాలు లేక విద్యార్థులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చేసేదేమీ లేక కొంత మంది తల్లిదండ్రులు తమ పిల్లల్ని చదువు మాన్పిస్తున్న సంఘటలు కోకోళ్ళలు. అలాంటి దుస్థితి రాకముందే మాకు బస్సు సౌకర్యం కల్పించాలంటూ కేశంపేట మండలం బొదునంపల్లి గ్రామ విద్యార్థులు ప్రజా ప్రతినిధులను, సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు. ఆగ్రామ విద్యార్థులు పైచదువులను అభ్యసించాలంటే మండల కేంద్రానికి చేరుకోవాలి. బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, గ్రామం నుండి కేశంపేటకు వెళ్లేందుకు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. కరోనా కంటే ముందు షాద్‌నగర్ వెళ్ళటానికి ఉదయం సమయంలో బస్సు సౌకర్యం ఉండేదని కరోనా తర్వాత బస్సు రాకపోవడంతో విద్యార్థులు, గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. బస్సు సౌకర్యం కల్పించాలని షాద్‌నగర్ బస్సు డిపో మేనేజర్‌కు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకపోయిందిన్నారు. విద్యార్థుల, ప్రయాణికుల సమస్య లను దృష్టిలో పెట్టుకొని బస్సు సౌకర్యం కల్పించాలని బొదునంపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యార్థులకు నాయకత్వ లక్షణాలుండాలి





● కొత్తగాడి జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి

నవతెలంగాణ- వికారాబాద్ కలెక్టరేట్

విద్యార్థులకు నాయకత్వ లక్షణాలుండాలని ముఖ్యఅతిథిగా జడ్పీహెచ్ ఎస్, కొత్తగడి, ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి అన్నారు. టిఎస్ డబ్ల్యూ ఆర్ఎస్, కొత్తగడి కళాశాలలో వాయి స్ ఫర్ గర్ల్స్ లిసఖిలి క్యాంపు శుక్రవారం ముగింపు కార్యక్రమం జరిగింది. దీనికి ప్రిన్సిపల్ పి.అపర్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జడ్పీహెచ్ఎస్ కొత్తగడి, ప్రధానోపాధ్యాయులు మధు సూదన్ రెడ్డి హాజరయ్యారు. ఈ క్యాంపునకు, ఆమంగల్, కోకట్, కమ్మదనం, బంట్వారం, చేవెళ్ల, మోమిన్ పేట్, మహేశ్వరం కొత్త గడి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల నుండి 8వ తరగతి విద్యార్థినులు హాజరయ్యారు. కార్యక్రమానికి ప్రాజెక్టు కోఆర్డినేటర్‌గా అనుష్క బిస్వాన్, ఫీల్డ్ కోఆర్డినేటర్ గా ఆకాంక్ష జైన్ , కౌన్సిలర్లుగా స్వర్ణాలి రాయ్, అదితి యాదవ్, శ్రీజ, శ్వేత వ్యవహరించారు. ముగ్గురు విద్యార్థినిలు నీట్ సీట్లు సాధించేలా ప్రోత్సహించిన నాయకత్వ లక్షణాలు కలిగిన కొత్తగడి ప్రిన్సిపల్ అపర్ణని అభినందించారు. విద్యార్థినిల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పేద విద్యా ర్థులకు ఇటువంటి ఉపయోగకరమైన క్యాంపులు నిర్వహిస్తున్నందుకు గురుకులాల సెక్రటరీ రొనాల్డ్ రోస్‌కి ప్రిన్సిపల్ ధన్యవాదాలు తెలిపారు.

'గ్రూప్ 4 పరీక్ష బందోబస్త్‌లో నిర్లక్ష్యం చేస్తే కఠినమైన చర్యలు '

నవతెలంగాణ- వికారాబాద్ ప్రతినిధి

నేడు గ్రూప్ 4 పరీక్షకు బందోబస్త్‌లో నిర్లక్ష్యం చేస్తే కఠినమైన చర్యలు ఉంటాయని ఎస్పీ కోటి రెడ్డి అన్నారు. బందోబస్త్ విధులు నిర్వహించే పోలీస్ అధికారులు సిబ్బంది ఎవ్వరూ తమ విధుల్లో నిర్లక్ష్యం చేయవద్దని ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. జిల్లా అదనపు ఎస్పీ శ్రీని వాస్, వికారాబాద్ సబ్ డివిజన్ అదనపు ఎస్పీ సత్యనారాయణ, డీటీసీ డీస్పీ విజయ్ కుమార్, ఇన్స్‌పెక్టర్‌లు సిబ్బంది తదితరులున్నారు.

టీడీపీ జాతీయ కార్యదర్శిగా కాసాని వీరేష్

శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి చింతక్రింది చక్రపాణి



నవతెలంగాణ-మంచాల

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శిగా కాసాని వీరేష్ నియమితులైయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి చింతక్రింది చక్రపాణి కాసాని వీరేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ అనునిత్యం ప్రజల మధ్య, పార్టీ నాయకులతో ఉత్సాహంగా తిరిగే, నవ యువకుడు కాసాని వీరేష్‌కు టీడీపీ జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు రావడం మంచి పరిణామమన్నారు. పార్టీ మరింత బలోపేతం కావడం కోసం ఉపయోగపడుతోందన్నారు.

దివాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ప్రముఖ సంఘ సేవకులు పద్మజ ఫర్టిలిటి హాస్పిటల్ యజమాని దివాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మియాపూర్‌కు చెందిన యువకులు, బీజేపీ శ్రేణులు రాజు రజక, రత్న కుమార్, మోహన్‌లు దివాకర్‌రెడ్డికి పుష్ప గుచ్చాలు అందించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

దశలవారిగా పెండింగ్ పనుల అభివృద్ధి

- ఎంపీపీ రఘుమారెడ్డి



నవతెలంగాణ-మహేశ్వరం

పెండింగ్ పనులు దశల వారిగా అభివృద్ధి చేస్తున్నామని ఎంపీపీ రఘుమారెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం మండల కేంద్రంలో రూ. 19 లక్షలతో అంబేద్కర్ చౌరస్తా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు రోడ్డు వెడల్పు, డివైడర్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహేశ్వరం మండలానికి వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం కోట్ల రూపాయలను వెచ్చించడం జరిగిందని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు, మండలాలు అభివృద్ధిలో పయనిస్తున్నాయని అన్నారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి మండలానికి కోట్ల రూపాలయల నిధులతో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుదర్శన్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్, జిల్లా రైతు సమన్వయ సమితి నాయకుడు కూనయాదయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆనందం, మాజీ ఉపసర్పంచ్ దోమ శ్రీనివాస్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు జోరల రమేష్, కర్నాటి మనోహర్, కాకి కుమార్, సంజీవ వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

అధ్యాపకుల దరఖాస్తులు ఆహ్వానం

- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విరూపాక్షప్ప

నవతెలంగాణ-మహేశ్వరం

మహాత్మా జ్యోతి బాపూలే తెలంగాణ బీసీ సంక్షేమ కందుకూరు గురుకుల డిగ్రీ కళాలలో పురుష,మహిళా అభ్యర్థుల నుంచి అతిథి అధ్యాపకులుగా విధులు నిర్వహించేందుకు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విరూపాక్షప్ప శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగు, ఇంగ్లీష్, పొలిటికల్ సైన్స్, హిస్టరీ, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, బొటాని, జ్యువాలజీ, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్, కామర్స్, మేనేజ్‌మెంట్, మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ, జియాలజీ, ఫిజికల్ డైరెక్టర్, లైబ్రేరియన్, హెల్స్ సూపర్‌వైజర్, స్టాఫ్ నర్స్, పీహెచ్, ఎంఫిల్, నెట్, సెట్, స్లెట్ బోధించేందుకు అర్హత కలిగిన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఓపెన్ కేటగిరి, బీసీ కేటగిరి అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టుల్లో కనీసం 55 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ, కేటగిరి అభ్యర్థులు కనీసం 50 శాతం మార్కులు పొంది ఉండాలని తెలిపారు. డిగ్రీ, పీజీ కళాశాలలో పనిచేసిన అనుభవం మాత్రమే పరిగణించనున్నట్టు పేర్కొన్నారు. దరఖాస్తుతో పాటు పీజీ సర్టిఫికెట్స్, పీహెచ్డీ, ఎంఫిల్ , సర్వీస్ సర్టిఫికెట్ మొదలగు వాటిని జతపరుచాలని సూచించారు. కళాశాల, సబ్జెక్టు అవసరాలను ప్రకారం మెరిట్ ఆధారంగా అభ్యర్థులను డెమో, ఇంటర్వ్యూలకు పిలవడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తులను ఆర్‌సీవో కార్యాలయం, ఎంజేపీ డిగ్రీ కళాశాలలో పొందవచ్చని పేర్కొన్నారు. జూలై 8 గురువారం వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. డెమో/ ఇంటర్వ్యూ తేదీని మీరు దరఖాస్తులో పొందుపరిచిన మొబైన నెంబర్ ద్వారా తెలియజేస్తామని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 9989289715 ను సంప్రదించాలని సూచించారు.

షిరిడి సాయి సేవాదళ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నులు పంపిణీ



నవతెలంగాణ-శంకర్‌పల్లి

షిరిడి సాయి సేవాదళ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేసినట్టు సేవాదళ్ వ్యవస్థాపకులు కాళ్ల రత్నాజీ రావు, సామాజిక కార్యకర్త మర్పల్లి అశోక్ అన్నారు.ప్రభుత్వ బడులల్లో చదువుకునే పేద విద్యార్థులకు శ్రీ షిరిడి సాయి సేవాదళ్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర శంకర్పల్లి ప్రాథమిక పాఠశాల, అయ్యప్ప రెడ్డి గూడ ప్రాథమిక పాఠశాల, పిల్లిగుండ్ల ప్రాథమిక పాఠశాల, కొండకల్‌తండాలో రూ.25 వేలతో వెయ్యి లాంగ్ నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణతో చదువుకుంటేనే ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు. ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను ఎప్పటికప్పుడూ చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవాదళ్ సభ్యులు పీ. సుబ్రహ్మణ్యం, టీ. చక్రధర్ రావు, కొండూరు శివసాయి రామ్, జితేందర్ గౌడ్, ఉమామహేశ్వరరావు, సంతోష్ కుమార్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, రాజశేఖర్, సదాలక్ష్మి, బాలమణి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

- వ్యవసాయ సంచాలకులు రాజారత్నం



నవతెలంగాణ-మొయినాబాద్

కల్తీ విత్తనాలు విక్రయిస్తే, కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ సంచాలకులు రాజారత్నం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ ఫర్టిలైజర్ ఎరువుల దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు, పురుగు మందులను అందజేయాలన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రసీదుపైన సంతకాలు తీసుకుని,ఆ రసీదును కచ్చితంగా రైతులకు అందించాలని అన్నారు. పత్తి విత్తనాలు, గోదాంలో ఉన్న విత్తనాలను తనిఖీ చేశారు. డీలర్లు రైతులకు నకిలీ విత్తనాలు గాని లేదా అధిక ధరలకు విత్తనాలు అమ్మినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాగమ్మ కు సూచించారు. కార్యక్రమంలో విత్తన డీలర్లు వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



నవతెలంగాణ-మంచాల

నిరుపేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఆరుట్ల గ్రామానికి చెందిన కొండురూ సతీష్‌కు నిమ్స్ హాస్పటల్ గుండె ఆపరేషన్ కోసం ప్రభుత్వం అత్వసర సహాయం క్రింద రూ.2 లక్షల 50 వేలు ఎల్‌వోసీ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆరుట్ల గ్రామానికి చెందిన కొండురు సతీష్ తండ్రి జంగయ్య తిరుమల హెూటల్‌కు నిమ్స్ హాస్పటల్ హైదరాబాద్‌లో గుండె ఆపరేషన్ కోసం ప్రభుత్వ అత్యవసర సహాయం కింద 2,50,000 రూపాయల ఎల్‌వోసీ చెక్కును సతీష్ సోదరుడు శేఖర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చీరాల రమేష్, పార్టీ గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు పున్నమ్ రాము, బైకని మహేందర్ యాదవ్, నాయకులు మొగ్రి ఐలయ్య, ఆ పార్టీ యూత్ మండల ఉపాధ్యక్షులు పొలమోని శ్రీకాంత్, సభ్యులు డబ్బికార్ భారత్ తదితరులున్నారు.

గ్రూప్-4 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- రూట్ ఆఫీసర్ మండల తహసీల్దార్ రాములు



నవతెలంగాణ-కొత్తూరు

గ్రూప్-4 పరీక్షలకు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేసి పరీక్ష నిర్వాహణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి తగిన సూచనలు సలహాలు అందించినట్టు రూట్ ఆఫీసర్ మండల తహసీల్దార్ రాములు తెలిపారు.శుక్రవారం ఈ సందర్భంగా తహసీల్దార్ రాములు మాట్లాడుతూ ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-4 పరీక్ష సెంటర్లు కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మాంటిసోరి హై స్కూల్‌లో నిర్వ హిస్తుందన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 288 మంది, మాంటి స్సోరి హైస్కూల్లో 216 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నట్టు తెలిపారు. అభ్యర్థులందరూ పరీక్ష సమయానికి ముందే సెంటర్ వద్దకు చేరుకోవాలని సూచించారు.

హాఫీజ్‌పేట్ అభివృద్ధికి నిధులు మంజూరు

- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



నవతెలంగాణ-చందానగర్

హాఫీజ్‌పేట్ డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్టు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తెలిపారు. శుక్రవారం అంబేద్కర్ నగర్, ఓల్డ్ హాఫీజ్‌పేట్ గ్రామం, అల్విన్ కాలనీ, ఆర్టీసీ కాలనీ, హాఫీజ్ పెట్ డివిజన్ అభివృద్ధికి మంజూరైన నిధులు రూ.5 కోట్ల 17లక్షల 20వేలతో చేపట్టనున్న పలు సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పలు అభివృద్ధి పనులు హుడాకాలనీ, దత్తసాయి ఎనక్లేవ్, రామకృష్ణ నగర్, ఆర్టీసీ కాలనీ, మైత్రి నగర్ కాలనీలో రూ.169.50 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. అల్విన్ కాలనీ, వైశాలి నగర్, హెచ్ఐజీ ఉషోదయా కాలనీలో రూ. 70.70 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులు, ఓల్డ్ హాఫీజ్ పెట్ గ్రామం, ప్రాజెయ సిటీ, జనప్రియనగర్ కాలనీలో రూ.169.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. అదే విధంగా వార్డు కార్యాలయం, యూత్ కాలనీ, సాయినగర్ రూ.107.50 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ హాఫీజ్‌పేట్ డివిజన్ అభివృద్ధికి మున్సిపల్ శాఖ మంత్రి వర్యులు కేటీఆర్‌కు, చేవెళ్ల ఎంపీ డాక్టర్.రంజిత్ రెడ్డికి, ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అరికెపూడి గాంధీలకు ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్‌పేట్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు బలింగ్ గౌతమ్ గౌడ్, సీనియర్ నాయకులు నల్ల సంజీవ రెడ్డి, బలింగ్ యాదగిరిగౌడ్, గౌరవ అధ్యక్షులు లక్షారెడ్డి, వాలా హరీష్ రావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు, రాజారామ్, వార్డు సభ్యులు శేఖర్ ముదిరాజ్, హాఫీజ్‌పెట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కంది జ్ఞానేశ్వర్, భగత్ ముదిరాజ్, సుదర్శన్, బీఆర్ఎస్ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్ట్ భూ నిర్వాసితులకు జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ అన్యాయం

- బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ చింతల నందకిషోర్
- జీఎంఆర్ స్కూల్ వద్ద స్థానికుల ఆందోళన



నవతెలంగాణ-శంషాబాద్

ఎయిర్ పోర్టు కారణంగా భూ నిర్వాసితులైన కుటుంబాలను ఆదుకుంటామని వారి పిల్లలను చక్కగా చదివిస్తామని జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హామీనిచ్చిన జీఎంఆర్ సంస్థ మోసం చేసిందని రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ చింతల నందకిషోర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎయిర్ పోర్ట్ కాలనీకి చెందిన భూ నిర్వాసితులు శుక్రవారం జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ చిన్మయ విద్యాలయం స్కూల్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన నిర్వాసితుల తరపున ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరిట్ విద్యార్థులకు ఇవ్వాల్సిన అడ్మిషన్లను ప్రయివేటు గా అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ సమయంలో భూములు, ఇండ్లు కోల్పోయిన వారి పిల్లలకు ఉచితంగా విద్య ఇస్తామని మాట ఇచ్చి తప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎయిర్ పోర్ట్ కోసం సర్వం పోగొట్టుకున్న వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిర్వాసితుల కుటుంబాల పిల్లలకు చట్టబద్ధంగా ఉచితంగా అడ్మిషన్లు ఇవ్వాలన్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితులు నాయకులు పాల్గొన్నారు.



ఇర్విన్ మండలంలో కలపొద్దు..

- కొనసాగుతున్న వినతుల పరంపర



నవతెలంగాణ-మాడ్గుల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇర్విన్ గ్రామపంచాయతీని నూతన మండలంగా ఏర్పాటు చేస్తామని నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో ఇర్విన్ నూతన మండలంలో తమ గ్రామాలను కలుపవద్దని ఆయా గ్రామాల నుంచి పెద్ద ఎత్తున అభ్యంతరాలు వెలుబడుతున్నాయి. ఈ సందర్భంగా ఇర్విన్ నూతన మండలంలో చేర్చుకున్నట్టు పొందుపరిచిన అన్నే బోయిన్‌పల్లి, పాత బ్రాహ్మణపల్లి, కొత్త బ్రాహ్మణపల్లి, అందుగుల, సుద్దపల్లి, పలు తండాల గ్రామస్తులు ప్రజాప్రతినిధులతో కలిసి అధికారుల వద్ద అభ్యంతరాలతో కూడిన వినతిపత్రాలు అందజేశారు. అన్నేబోయిన్ పల్లి గ్రామ పంచాయతీనీ మాడ్గుల మండలంలోనే కొనసాగించాలని అందుకు సంబంధించిన కారణాలు వివరిస్తూ ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ ఆమనగంటి రామిరెడ్డి, గ్రామస్తులతో శుక్రవారం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ,ఆర్డీఓ, జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసినట్టు గ్రామ సర్పంచ్ పోలే కళా యాదయ్య తెలిపారు. అదేవిధంగా అన్ని వనరులు సౌకర్యాలకు అతి చేరువలో ఉన్న బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీని మాడు గుల మండలంలోని కొనసాగించాలని గ్రామ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్యతో కలిసి గ్రామస్తులు జిల్లా కలెక్టరేట్లో డిప్యూటీ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు నారకట వెంకటయ్య, జెల్ల కొండల్, రాజమోని రమేష్, కోరుకోరు పద్మయ్య, రాజమోని ఆంజనేయులు, రాజమోని అనిల్, జెల్ల రమేష్ గౌడ్, గజ్జ ఆంజనేయులు, కోరుకోరు తిరుపతయ్య, పందుల నాగరాజు, పందుల అజయ్, రణం పెల్లి శ్రీను, జెల్ల యాదయ్య, కట్ట మహేష్, నాగిళ్ళ మహేష్ ఉన్నారు.

మండల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో..

నూతన ఇర్విన్ మండలాన్ని స్వాగతిస్తున్నామని అయితే రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల ప్రయోజనాలు, అవసరాలరీత్యా ఆయా మండలాల్లో గ్రామాలను కలపాలని ప్రజల అభిప్రాయం ప్రకారం గ్రామాలను విభజించాలని ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాడ్గుల మండల పరిరక్షణ కమిటీ నాయకులు గౌని రమేష్ గౌడ్, ఎమ్మె వెంకటయ్య, గౌని తిరుపతి పబ్బు శ్రీనివాస్‌గౌడ్ కంచర్ల లక్ష్మీనారాయణ, బాల్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, తమస్,మహిళా సంఘం నాయకురాలు, అన్నేబోయిన్‌పల్లి, మాడ్గుల పాతబ్రాహ్మణపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.





జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేట్ పాఠశాలలో ఉచిత విద్య అందించాలి

- డీఈఓను కలిసిన టీయూడబ్ల్యూజే(ఐజేయూ) నాయకులు



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

వికారాబాద్ జిల్లాలో పనిచేసే జర్నలిస్ట్‌ల పిల్లలకు ప్రయివేట్ పాఠశాలల్లో ఉచితంగా విద్యను అభ్యసించే విధంగా చర్యలు తీసుకోవాలని శుక్రవారం టీయూడబ్ల్యూజే(ఐజేయూ) వికారాబాద్ జిల్లా నాయకులు జిల్లా విద్యాధికారిని రేణుకాదేవికి అందజేసిన వినతిపత్రంలో కోరారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్ మాట్లాడుతూ గతేడాది జిల్లాలో ఉన్న ప్రయివేట్ విద్యా సంస్థల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి జర్నలిస్టుల పిల్లలకు పాఠశాల ఫీజులో రాయితీ ఇవ్వాలని ఆదేశించిన కొన్ని పాఠశాలలు యాజమాన్యాలు రాయితీ ఇవ్వకుండా పూర్తిస్థాయిలో ఫీజులు వసూల్లు చేశారని తెలిపారు. ఇప్పటికైనా జర్నలిస్టుల పిల్లలకు రాయితీ ఇవ్వాలని ఇతర జిల్లాల మాదిరిగా సర్క్యులర్ జారీ చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో జిల్లా విద్యాధికారిని త్వరలో తగిన చర్యలు తీసుకుంటానని హామీనిచ్చినట్టు చెప్పారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లి జర్నలిస్టులకు సరైన న్యాయం చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపా ధ్యక్షులు పి.వెంకటరమణ, జిల్లా నాయకులు పి. చుక్కయ్య, సమ్మని రవీందర్, నియోజకవర్గ కోశాధికారి పి. అశోక్, నాయకులు ప్రమోద్, వెంకట్, నాగిరెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

శ్రీ రామాంజనేయ సమాఖ్య భవనంలో చోరీ

- గొడలు పగులగొట్టిన దుండగులు
- సీసీకెమెరాలు ధ్వంసం





నవతెలంగాణ-షాబాద్

షాదన్‌గర్-కంది జాతీయ రహదారికి దగ్గరలో ఉన్న శ్రీ రామాంజనేయ సమాఖ్య భవనంలో గోడను కూల్చి దుండగులు లోపలికి ప్రవేశించారు. ఈ ఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి చోటు చేసుకుంది.ఇన్‌స్పెక్టర్ గురువయ్యగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం షాబాద్‌లోని శ్రీ రామాంజనేయ సమాఖ్య భవనంలో పనిచేసే సిబ్బంది రాత్రి ఆరున్న గంటలకు విధులు ముగించుకుని ఇంటికి వెళ్లిపోయారు. శుక్రవారం ఉదయం ఎప్పటిలాగే ఆఫీసు తెరిచేందుకు సిబ్బంది రవీందర్ గౌడ్ భవనానికి వెళ్లగా అక్కడ ఉన్న సీసీ కెమెరాలు ధ్వంసమై కనిపించాయి. అనుమానంతో లోపలికి వెళ్లి చూడగా వెనకాల వైపు కిటికీ గోడను పగులగొట్టి కిటికినీ తొలగించి ఉండటం గమనించారు. దీంతో అప్రమత బిమైన ఆఫీసు లో దొంగలు పడ్డ విషయాన్ని పోలీసులకు తెలిపారు. పోలీ సులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, భవనం వెనకాల కార్యాలయం లాకర్‌ను పగులగొట్టి ఉంది. ఆఫీసులో బీరువాలన్నింటినీ పగులగొట్టినా వారికి ఒక్క రూపాయి కూడా లభించలేదు. దీంతో అక్కడ సీసీ కెమెరాను ధ్వంసం చేసి, 3 కెమెరాలు, డీవీఆర్ బాక్సులు వెంట తీసుకుని వెళ్లారు. క్లూస్‌టం, ఫింగర్ టీం వచ్చి నమూనాలను పరిశీలించారు. సమాఖ్య సీఈవో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. శ్రీ రామాంజనేయ సమాఖ్య భవనంలో ఇది మూడోవ సారి. గతంలో కూడా రెండు సార్లు ఈ భవనంలోకి దొంగలు ప్రవేశించి, చోరీ చేసేందుకు యత్నించారు. అప్పుడు సీసీ కెమెరాల్లో దొంగలు మాస్కులు, చేతులకు గ్లౌజులు ధరించి కనిపించారు. అప్పటి ప్రయత్నాల్లో వారికి లోపలికి ప్రవేశించేందుకు వీలు కాకపోవడంతో తిరిగి వెళ్లిపోయారు.రెండు సార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోకపోవడంతోనే మూడోసారి చోరి జరిగిందని సమాఖ్య సిబ్బంది తెలిపారు. ఈ చోరీ యత్నంలో దుండగలు గోడలను పగలగొట్టడం, సీసీ కెమెరాలను ధ్వంసం చేయడం చూస్తే దొంగ తనాల్లో ఆరితేరిన వారి పనేనని స్థానికులు అనుమానిస్తున్నారు. జాతీయ రహదారికి పక్కనే ఇలా చోరీ జరిగితే, గస్తీలో తిరిగే పోలీసులు ఏం చేస్తున్నారని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. రాత్రి సమయాల్లో పోలీసులు గస్తీ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు.

పదిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు అందజేత



- ఎంపీటీసీ ప్రవళిక వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-శంకర్‌పల్లి

పదోవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు బహుమతిని కానుకగా పొద్దుటూరు ఎంపీటీసీ ప్రవళికవెంకట్‌రెడ్డి అందజేశారు. శుక్రవారం ఎంపీటీసీ ప్రవళికవెంకట్ రెడ్డి దంపతులు తన తండ్రి కీశే బొల్లారం రంగారెడ్డి వర్థంతి సందర్భంగా పదోవ తరగతి విద్యార్థులకు రూ.10 వేలు చొప్పున నగదు అందజేశారు. అనంతరం ఎంపీటీసీ మాట్లాడుతూ శంకర్‌పల్లి మండలంలోని పొద్దటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదోవ తరగతి విద్యార్థులను ప్రోత్సహిస్తూ జనవరి 26 రిపబ్లిక్ డే, పండగ సందర్భంగా విద్యార్థులకు ఇచ్చిన మాట నెరవేర్చడం జరిగిందన్నారు. రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు అధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ ఐదు జతల బట్టలు కొనుకోని, కాలేజీ బ్యాగ్ వేసుకుని హుందాగా కాలేజీకి వెళ్లి, బాగా చదువుకోవాలని సూచించారు. చక్కటి వస్త్రధారణ మనకు ఎంతో ఆత్మ విశ్వాసాన్ని కలగజేస్తుందన్నారు. 'మీ అన్నయ్య మీకిచ్చిన బహుమతిగా దీనిని చూడాలని' కోరారు. ఇంటర్మీడియట్ చదువు ప్రతి విద్యార్థి దశలో కీలకమైన మలుపు అని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా చదువుపైనే దృష్టి సారించి 80 శాతం మార్కులు సాధించుకోవాలని సూచించారు. మన గ్రామ పాఠశాల నుంచి డాక్టర్లు ఇంజినీర్లు, సైంటిస్టులు లాయర్లు, లాంటి ఉన్నత, కొలువులు సాధించాలని కోరారు. మరో పదేండ్లలో 10 కలలను సాకారం చేసుకుందామనీ, దీనికి తన వంతుగా బాధ్యత నిర్వహిస్తానని తెలిపారు. విద్యార్థుల తల్లి దండ్రులు కూడా పిల్లల పట్ల మరింత శ్రద్ధ వహించాలని కోరారు. పాఠశాలలో చక్కటి విద్యాబోధన చేస్తున్నటువంటి గురువులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తాను సేవా భావంతోనే చేస్తున్న కార్యక్రమం అని, పదవిలో ఉన్నా లేకున్నా గ్రామస్తులకు నిరంతరం తనవంతుగా సేవలందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగయ్య, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు తీర్చి, కొత్త విధానానికి నాంది

- యువ నాయకులు రఘునాథ్ యాదవ్

నవతెలంగాణ-చందానగర్

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉన్న సమస్యలను తీర్చి, యువతను, విద్యార్థులను చైతన్యపర్చడానికి నాంది పలుకుతున్నట్టు యువ నాయకులు రఘునాథ్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మదీనాగూడలోని ఓ హెూటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు గత జిహెచ్ఎంసీ కార్పొరేట్ ఎన్నికల్లో బీజేపీ తరుపున పోటీచేసి తక్కువ ఓట్లతో ఓడిపోవడం జరిగిందనీ తదనంతరం బీజేపీలో తగిన గుర్తింపు ఉన్నపటికీ, సిద్దాంత పరంగా బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉందన్నారు.దీంతో తాను ఏకీభవించక పోవడంతో కాంగ్రెస్ పార్టీ పెద్దల ఆహ్వానం మేరకు జూలై 2న అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరురుతున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరుపున తన అభిమానులు, కార్య కర్తలు, నాయకులతో కలిసి నియోజకవర్గంలో పాదయాత్ర చేసి ప్రజా సమస్యలు తెల్సుకుంటానని చెప్పారు. తమ ఫౌండేషన్ తరుపున సేవా కర్యక్రమాలు కొనసాగిస్తూ విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు పంపిణి చేస్తామన్నారు. ఇక్కడ ఉన్న ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేయడంతో పాటు కమిషన్ల కోసం కార్పొరేట్ సంస్థలకు కట్టాబేడుతూ పేదలకు మాత్రం ఇవ్వడం లేదన్నారు.పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరినీ కలుపుకుని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

- మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్



నవతెలంగాణ-పరిగి

పరిగి మున్సిపల్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ అన్నారు.పరిగి పురపాలక సంఘ పరిధిలో ఉన్న పదో వార్డు శ్రీనివాస కాలనీలో అండర్ డ్రయినేజీ మురుగునీటితో కాలనీ వాసులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శుక్రవారం జేసీబీతో పనులను చైర్మన్ శ్రీ ముకుంద అశోక్ కుమార్, కమిషనర్ శ్రీనివాసన్ దగ్గరుండి పూర్తి చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస కాలనీలో నెలకొన్న అండర్ డ్రయినేజీ మురుగు నీటి సమస్య గురించి తమ దృష్టికి తీసుకురావడంతో వెంటనే సమస్యను పరిష్కరించామని అన్నారు. మున్సిపల్ లో ఏలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పురపాలక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సంపత్ కుమార్, బిల్ కలెక్టర్స్, ఆయా కాలనీవాసులు కిషన్ పంతులు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.